# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

Connect us - @prajaprashna

సంపుటి: 3 సంచిక: 179 పేజీలు - 08

శనివారం, సెప్టెంబర్ 23, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



MAHESH KUMAR KOVURY CELL:9885824338

STOOP TAILORS&TEXTILES

SUITING,SHIRTING&READYMADES MENS'S WEAR&KID'S WEAR

18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRINAKA


# షర్మిల ఆశలు గల్లంతు

## - షర్మిలను సైడ్ చేసిన కాంగ్రెస్






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వైఎస్సార్టీపీ అధినేత్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి తనయ వైఎస్.షర్మిల పొలిటికల్‌గా సైడ్ అవుతున్నారా.? భవిష్యత్ ఏమిటో.? ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారా.? అంటే అవుననే అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. తెలంగాణలో వైఎస్సార్ పాలన తెస్తానని అడుగు పెట్టిన షర్మిల సుమారు 3500 కిలోమీటర్లు పాదయాత్ర కూడా చేశారు. కానీ అధినేత్రిగా ఆమెకు కూడా తగిన గుర్తింపు రాలేదు. దీంతో కాంగ్రెస్‌లో తన పార్టీ విలీనంతో పాటుగా రాజకీయ భవిష్యత్ అదే పార్టీలో కొనసాగించాలని షర్మిల నిర్ణయించారు. కానీ, కాంగ్రెస్ మార్క్ రాజకీయాలతో ఆ ఆశలు కూడా గల్లంతయ్యాయి. అటు అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారుపై కసరత్తు చేస్తోంది. దీంతో తెలంగాణలోనే తన రాజకీయ జీవితం అని ప్రకటించిన షర్మిల భవిష్యత్ కార్యాచరణ ఏంటో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

### కాంగ్రెస్ మార్క్ రాజకీయం

తెలంగాణలో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. వైఎస్. షర్మిల ఆశలు ఫలించే అవకాశం కనిపించటం లేదు. మరి కొద్ది రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. అటు కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు ప్రక్రియ వేగవంతం చేసింది. వైఎస్సార్టీపీ అధినేత్రిగా షర్మిల తాను వచ్చే ఎన్నికల్లో ఖమ్మం జిల్లా పాలేరు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. అక్కడ స్థానికంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే సమయంలో తన పార్టీ అనుకున్న స్థాయిలో ఎదగకపోవటంతో కాంగ్రెస్‌లో విలీనం దిశగా కసరత్తు చేశారు. ఇందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.
కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ ద్వారా రాయభారం నడిపారు. నేరుగా సోనియా, రాహుల్ తో ఢిల్లీలో సమావేశమయ్యారు.

### కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ

కాంగ్రెస్ అగ్రనేతలతో షర్మిల భేటీ అయినప్పుడు వైఎస్సార్ కుమార్తెగా షర్మిలకు సోనియా, రాహుల్ గౌరవం ఇచ్చారు. నాడు వైఎస్సార్ పేరు సీబీఐ ఎఫ్ఐఆర్‌లో చోటు చేసుకున్న పరిణామాలపైన స్పష్టత ఇచ్చారు. వారు చెప్పిన అంశాలతో వైఎస్సార్ పేరు సీబీఐ చార్జిషీట్లలో

6లో

# మహిళా బిల్లు తక్షణ అమలు

## - కేంద్రానికి రాహుల్ డిమాండ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంటు ప్రత్యేక సమావేశాల పేరుతో కేంద్రం నిర్వహించిన నాలుగు రోజుల భేటీలో దశాబ్దాలుగా పెండిగ్ లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. తొలుత లోక్ సభలో, అనంతరం నిన్న రాజ్యసభలోనూ అమోదం పొందిన ఈ బిల్లు ద్వారా లోక్ సభతో పాటు రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మహిళలకు 33 సీట్లు రిజర్వ్ చేసేందుకు వీలు కలగబోతోంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలన్నీ తక్షణ అమలుకు డిమాండ్ చేశాయి. బిల్లు ఆమోదం తర్వాత రాహుల్ గాంధీ దీన్ని తక్షణం అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం తర్వాత మహిళా బిల్లును రాష్ట్రపతి కూడా ఆమోదిస్తే వెంటనే అమల్లోకి వస్తుంది. అయితే కేంద్రం మాత్రం ఇప్పటికిప్పుడు ఈ బిల్లు అమల్లోకి వస్తే ఇబ్బందులు తప్పవని భావిస్తోంది. ముఖ్యంగా వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఈ బిల్లు ద్వారా మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం సాధ్యం కాదని భావిస్తోంది. దీంతో ఈ బిల్లు ఇప్పుడు ఆమోదం పొందినా 2029 తర్వాతే దీని ఫలాలు మహిళలకు అందుతాయని చెబుతోంది.

6లో

# పూర్తయిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ మీటింగ్

## - 60 శాతానికిపైగా ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా ఖరారు

**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం పూర్తి అయింది. రెండు రోజుల పాటు కాగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం సాగిస్తుండగా శుక్రవారం దాదాపు ఐదు గంటల పాటు కొనసాగింది. తెలంగాణ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా దాదాపుగా పూర్తి అయినట్లు సమాచారం. అభ్యర్థుల ఎంపికలో సర్వే రిపోర్టు, సామాజిక వర్గం, బలమైన అభ్యర్థి అంశాలపై స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో చర్చించింది.

6లో



# ఏపీలో మద్యం స్కాంపై సీబీఐ విచారణ

## - కేంద్రాన్నికోరుతామన్న పురందేశ్వరి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ విచారణను తప్పనిసరిగా కోరుతామని ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ప్రతిరోజు మద్యం విక్రయాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనధికారింగా వైసిపి నాయకుల జేబుల్లోకి భారీ మొత్తాలు వెళ్తున్నాయనే విషయాన్ని ప్రజలంతా గమనించాలని కోరారు. విజయవాడ బిజెపి రాష్ట్ర

6లో

# సీఐడీ కస్టడీకి చంద్రబాబు



- స్కిల్ స్కాం కేసులో మరో సంచలనం
- చంద్రబాబును సీఐడీ కస్టడీకి ఇస్తూ సీబీఐ కోర్టు తీర్పు
- 5 రోజుల కస్టడీ అడగ్గా 2 రోజులకు అనుమతి

**అమరావతి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మరో సంచలనం. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు మరోసారి చుక్కెదురైంది. ఈ కేసులో చంద్రబాబు నాయుడును సీఐడీ కస్టడీకి అనుమతిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు తీర్పు ఇచ్చింది. 5 రోజుల పోలీస్ కస్టడీ కోరగా 2 రోజులు విచారించేందుకు న్యాయస్థానం అనుమతించింది. ఏపీ సీఐడీ పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకొని విచారించనున్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిని పోలీస్ కస్టడీలోకి తీసుకొని విచారించనుండటం తెలుగు రాష్ట్రాల్లో ఇదే తొలిసారి. చంద్రబాబు నాయుడు ప్రస్తుతం రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయన్ని విజయవాడలోని కార్యాలయానికి తీసుకొచ్చి విచారించే అంశం భద్రతా అంశాలతో ముడిపడి ఉంటుంది. టీడీపీ శ్రేణులు అడుగడుగునా అడ్డుపడి ఆందోళనలు నిర్వహించే అవకాశం కూడా ఉంది. అయితే చంద్రబాబును రెండు రోజుల కస్టడీకి అనుమించిన న్యాయస్థానం ఆయనను ఎక్కడ విచారిస్తారని సీఐడీని ప్రశ్నించింది. కాగా జైల్లోనే విచారిస్తామని కోర్టుకు సీఐడీ పోలీసులు తెలిపారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు నాయుడి రిమాండ్ శుక్రవారంతో

6లో

# అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఇంచార్జీలు

## - ఎన్నికల అభ్యర్థులపై నిఘా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులపై ఓ కన్నేసి ఉంచేందుకు, వారి గ్రౌండ్ వర్క్ ను ట్రాక్ చేసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ప్రతి నియోజకవర్గానికి ఇంచార్జీలను నియమించడంతో పాటు మంత్రులకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. నియోజకవర్గాల్లో అభ్యర్థుల పనితీరును ట్రాక్ చేయాలని కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. పార్టీ ఎమ్మెల్సీలు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు నియోజకవర్గాల్లో ఈ పనిని చేపట్టనున్నారు. రోజువారీ రిపోర్టులు ఇవ్వడం, నియోజకవర్గంలో అభ్యర్థి

6లో

# చేతులు కలిపిన ప్రత్యర్థులు

## - ఒకే ఫ్రేమ్‌లో కనిపించిన రాజయ్య, కడియం

- స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ పంచాయితీకి కేటీఆర్ ఫుల్‌స్టాప్
- ప్రగతిభవన్‌కు పిలిపించుకుని రాజయ్యను బుజ్జగించిన కేటీఆర్
- కేటీఆర్ హామీలకు సంతృప్తి చెంది కడియంకు జై కొట్టిన రాజయ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్‌లో ఉప్పునిప్పులా ఉండే ఇద్దరు నేతలు చేతులు కలిపారు. తన ప్రత్యర్థి విజయం కోసం ప్రయత్నిస్తానని చెప్పడం తెలంగాణ రాజకీయాల్లో హైలైట్‌గా నిలిచింది. స్టేషన్ ఘన్‌పూర్ అనగానే ఠక్కున గుర్తుకు వచ్చే రెండు పేర్లు కడియం శ్రీహరి, రాజయ్య. ఎప్పటి నుంచో వీళ్లిద్దరి మధ్య రాజకీయం మండుతూనే ఉంటుంది. ఒకరిపై ఒకరు నేరుగానే విమర్శలు చేసుకుంటారు. ఎన్నికలు సమీపిస్తున్న టైంలో వీళ్ల రాజకీయం ఏ స్థాయికి వెళుతుందో అన్న కంగారు బీఆర్ఎస్ పార్టీలో ఉండేది. అంచనాలను తలకిందులు చేస్తూ కడియం శ్రీహరి, రాజయ్య చేతులు కలిపారు.

6లో

# చంద్రయాన్ రీయాక్టివేషన్ కోసం ఇస్రో కసరత్తులు

- ల్యాండర్, రోవర్‌ల కనెక్షన్ కోసం ఇస్రో ప్రయత్నాలు
- చంద్రుడి దక్షిణ ధ్రువంపై స్లీప్ మోడ్‌లో ల్యాండర్, రోవర్
- జాబిల్లిపై సూర్యోదయం కావడంతో ఆశలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) చంద్రయాన్ 3 లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ ఎప్పుడు నిద్రావస్థ నుంచి బయటికి వస్తాయా అని భారత్‌తోపాటు

6లో



# అసెంబ్లీ సమావేశాల్ని బహిష్కరించిన టీడీపీ

## - స్పీకర్ తీరుపై శివాలెత్తిన అచ్చెనాయుడు

6లో



# ఎన్డీఏలోకి చేరిన జేడీఎస్

## - పొత్తు కుదిరింది ఇక సీట్ల సర్దుబాటే

- లోక్‌సభ ఎన్నికలకు ముందు కీలక పరిణామం
- ఎన్డీఏలో చేరిన కర్ణాటకలోని జేడీఎస్ పార్టీ
- జేడీఎస్ రాకను ఆహ్వానించిన బీజేపీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కర్ణాటకలో గత కొన్ని రోజులుగా తలెత్తిన సస్పెన్స్‌కు ఎట్టకేలకు ముగింపు లభించింది. ఇటీవల కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్న జనతాదళ్ సెక్యులర్ -జేడీఎస్ పార్టీ.. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్రంలో

6లో

# వచ్చే నెలలో బీజేపీ ప్రచార హోరు

## - రంగంలోకి మోడీ, అమిత్ షా .?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కమలం పార్టీ పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణలో ఎలాగైనా పాగా వేయాలని అస్త్రశస్త్రాలను ప్రయోగిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో కోల్పోయిన ఉనికి మళ్లీ సాధించాలన్న కసితో పని చేస్తోంది. డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో వరుస బహిరంగ సభలు నిర్వహించాలని కాషాయ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. పార్టీ అగ్రనేతలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలో ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. ఒకరి తర్వాత ఒకరు పర్యటించేలా రాష్ట్ర నాయకత్వం షెడ్యూల్ ఖరారు చేసే పనిలో నిమగ్నమైంది.

6లో

# 14 వ రోజు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

- నిరంతరం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సేవలు కొనసాగుతాయి
- ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కూడు,గూడు,గుడ్డ లేని ఎందరో అభాగ్యులు శేరిలింగంపల్లి నియోజవర్గంలో ఉన్నారని సందయ్యా మోమోరియల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్ అన్నారు.ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకోకపోయినా, అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోక నిర్లక్ష్యం చేసిన పేదవారిని ట్రస్ట్ అక్కున చేర్చుకొని విద్య ,వైద్యం, మౌలిక సదుపాయాలు అందిస్తుందిని ఆయన అన్నారు.నియోజకవర్గంలో ఏదో ఒకచోట రోజు అంతరాయం లేకుండా నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదర్ నగర్ డివిజన్ తులసి నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద కృష్ణవేణి నగర్,సాయి ప్రశాంత్ నగర్,శ్రీ రామ నగర్ సాయిచరణ్ కాలనీ వారి కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి 400 మందికి కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రభుత్వం ఇచ్చిన మాటను తుంగలో తొక్కి ప్రజల జుట్టును చేతిలో పట్టుకొని పాలిస్తుందన్నారు. ఈ రోజుల్లో కూడా కనీసం కూడు,గూడు,గుడ్డ,లేని ఎందరో అభాగ్యులు ఉన్నారని వారిని ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.అందుకే మా వంతు సహాయంగా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ వీలైనంత సహాయ, సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్,నరసింహ చారి, సీతారామరాజు,చంద్రమౌళి, రమణారెడ్డి, ఆంజనేయులు యాదవ్,నాగిరెడ్డి,రాజారెడ్డి, సునీల్ రెడ్డి,సిద్ధి నర్సింగ్, నరేష్,ఎత్తరి రమేష్, బాలకృష్ణ సైదమ్మ,పద్మ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# యువత చూపు బీఆర్ఎస్ వైపు

-ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదే

-ప్రభుత్వ విప్ శ్రీ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) యువత చూపు బిఆర్ఎస్ వైపు ఉందని రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారం కైవసం చేసుకుంటామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకి చెందిన కాంగ్రెస్,బీజేపీ పార్టీల కి చెందిన100 మంది నాయకులు, కార్యకర్తలు, యువకులు మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ యువత బీఆర్ఎస్ వైపే ఉందని, యువత ఈ రోజు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి చేరుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తూ,అండగా ఉంటూ ఆశీర్వాదిస్తున్నారని తెలిపారు.సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ లో చేరిన ముఖ్య నాయకులు వెంకటేష్, సహదేవ్,సాయి కృష్ణ యాదవ్, ఆఫ్రోజ్,రాజు, వినయ్, వంశీ,అస్లాం,రాజు,నరేందర్, ఉపేందర్, వినోద్,రాజేష్, బంటి, సోను రాము మరియు జైపాల్ ,హరికృష్ణ మరియు తదితరులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రూ. 1.64 కోట్లతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్లు,వరద నీటి కాల్వల నిర్మాణం పనులకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ తో కలిసి శంకుస్థాపన చేశారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం కెసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు శతాబ్దాల క్రితమే రాడికల్ ఫెమినిస్ట్ గురజాడ

-వర్తమాన భవిష్యత్తుని, స్మరించుకోవడమే గురజాడ దర్శనికత

- హెచ్ సి యు ప్రొఫెసర్ గుండెమెడ రాజు

- ఆచార్య దార్ల వెంకటేశ్వర్లు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గురజాడను,ఆయన సాహిత్యాన్ని స్మరించుకోవడమంటే గతాన్నీ, వర్తమానాన్నీ, భవిష్యత్తునీ చర్చించుకోవడమేనని అది గురజాడలోని దార్శనికతకు నిదర్శనమని హెచ్ సి యు సోషియాలజీ ప్రొఫెసర్ గుండెమెడ నాగరాజు వ్యాఖ్యానించారు.గత రెండు రోజులుగా జరుగుతున్న మహాకవి గురజాడ అప్పారావు జీవితం రచనలు జాతీయ సదస్సులో భాగంగా రెండవరోజు శుక్రవారం ఉదయం అంతర్జాల సదస్సు ప్రారంభ సభలో ఆచార్య గుండెమెడ నాగరాజు కీలకోపన్యాసం చేశారు. గురజాడ అప్పారావు రెండు శతాబ్దాల క్రితమే రాడికల్ ఫెమినిస్ట్ భావజాలాన్ని వ్యాప్తి చేశారని ఆచార్య నాగరాజు వ్యాఖ్యానించారు. గురజాడ చిత్రించిన కన్యక పాత్ర ఆత్మ స్వీయ రక్షణలో భాగంగానే చూడాలని, ఆ నాడు రాజరిక నియంతృత్వ ధోరణిని తిరుగుబాటు చేసే సామాన్య స్త్రీకి ప్రతీక ఆయన అన్నారు. గురజాడ అప్పారావు గారు మా ముత్తాత కావడం మా జీవితంలో ఒక అదృష్టమని ఆ వంశంలో పుట్టినందుకు తాము ఎంతో గర్వపడుతున్నామని ముఖ్య అతిథిగా పాల్గొన్న గురజాడ ముని మనవరాలు,గురజాడ ఫౌండేషన్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు గురజాడ అరుణ అన్నారు. నేడు ఆయన జీవితం, ఆయన రచనలు ప్రజలు సొత్తు అని ఆమె వ్యాఖ్యానించారు. అసమ్మతి పత్రం చాలావిలువైనదని గురజాడ అప్పారావు భావించేవారని ఆయన మునిమనవడు గురజాడ రవీంద్రుడు చెప్పారు. రెండు రోజులుగా జరుగుతున్న గురజాడ అప్పారావు జీవితం రచనలపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా గురజాడ రవీంద్రుడు పాల్గొని మాట్లాడారు. గురజాడ విశిష్ట అతిథిగా ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి, గౌరవ అతిథులుగా ఆచార్య జె.వి.రమణ, ఆచార్య శ్రీపురం యజ్ఞశేఖర్ పాల్గొన్నారు. ఈ ప్రారంభ సభకు ఆచార్య ఎం.గోనానాయక్, ముగింపు సభకు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. మధ్యలో వివిధ సమావేశాలకు ఆచార్య డి.విజయలక్ష్మి, డా.భూక్య తిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి అధ్యక్షులు సుమారు ముప్పై పత్రాలు సమర్పించారు. ముగింపు సదస్సులో కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు, భాషాశాఖ డైరెక్టర్ ఆచార్య ఎం.రామనాథంనాయుడు సమాపనోత్సవ ప్రసంగం చేశారు. విశిష్ట అతిథిగా గురజాడ ఫౌండేషన్ ఇండియా కార్యదర్శి పి.గోవిందరావు, గౌరవ అతిథులుగా ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డా.ఖాసీం పఠాన్ ఖాన్, డా.సుంకరగోపాల్ పాల్గొన్నారు. ఈ రెండు రోజులు సదస్సులో గురజాడ జీవితం, సాహిత్యం, భావజాలం, భాషాదృక్పథం, గేయాలు, కన్యాశుల్కం నాటకం తదితర అంశాలపై డా.చిల్లర భవానీ దేవి, రామరాజు విశాలాక్షి, డా.శైలమ్మ, డా. స్వర్ణలత, డా.వైరాగ్యం ప్రభాకర్, మొగిలిచెండు సురేష్ తదితరులు సుమారు నలభై ఐదు పత్రాలను సమర్పించారు. ఈ నివేదికను సదస్సు సహ సంచాలకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు నివేదించారు. ఈ సదస్సులో డా.సంగీతరావు, డా.అనంత శంకర్, డా.రాగ్యా నాయక్, మధుసూదన్ దయాకర్, వనజ, ఈర్ల కమలాకర్ , తుళ్లూరు రవి, నవీన్, ప్రసూన, భూక్య కాశీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి అనుమానాస్పద మృతి భయాందోళనలో కాలనీవాసులు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నల్లగండ్ల ఫ్లైఓవర్ పక్కన విద్యుత్ సరఫరా ప్రాంతం, వెర్టెక్స్ నిర్మాణ స్థలం వద్ద ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. చందానగర్ పోలీసులు తెలిపిన వివరాలు. నేనావత్ అనిల్ (26) ఫుడ్ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. చందానగర్ ఝరాసంగం చిల్లేపల్లి తండాకు చెందిన అనిల్ నల్లగండ్ల ఫ్లైఓవర్ పక్కన విగతా జీవిగా పడిఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడి కుడి చేతి, ఎడమ పాదాలు విద్యుత్ షాక్ కు గురైనట్లు గుర్తించారు. అయితే మృతదేహం సమీపంలో కటింగ్ ప్లేయర్, కటింగ్ టూల్ కనిపించడం, ఆ వ్యక్తికి ఆ సైట్ కు సంబంధంలేదని, అక్కడ ఉండడానికి గల కారణం ఇంకా తెలియలేదని చందానగర్ పోలీసులు తెలిపారు.

# ఏకంగా దేవుడి భూమి 8:34 గుంటలు స్వాహా..!!

- హైకోర్టును సంప్రదించిన ఫలితం లేదు
- బాధితుని పై కఠిన చర్య తీసుకోవాలి
- ఆర్డీవో వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) హత్నూర మండల పరిధిలోని చీక్ మద్దూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామివారి పేరిట 8 ఎకరాల 34 గుంటలు కలదు గ్రామస్తులు తెలిపిన ప్రకారం ఆలయ పూజారి జీతం బదులు ఆలయ భూమిని పూజారి కౌలు నిర్వహిస్తున్నాడు అకస్మాత్తుగా ఆలయ అర్చకులు మృతి చెందారు ఇట్టి భూమిని అదే గ్రామానికి చెందిన మంగలి రాములకు కౌలుకు ఇవ్వగా గ్రామస్తులకు మరియు ఎండోమెంట్ అధికారులకు తెలియకుండా 8 ఎకరాల 34 గుంటలు మంగలి రాములు పేరిట రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది ఇట్టి విషయాన్ని పై గ్రామస్తులు స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించిన న్యాయం జరగలేదు గ్రామస్తుల మేరకు సంగారెడ్డి ఆర్డీవోను సంప్రదించారు అయినా గాని ఫలితం లేదు గ్రామస్తులు అందరు కలిసి హైకోర్టును సంప్రదించగా హైకోర్టును సంప్రదించి దాదాపు సంవత్సరం గడుస్తున్న గాని ఎలాంటి ఫలితం లేకపోయింది కేసు కోర్టులో నడుస్తుండగా దేవాలయ భూమిని మంగలిరాములుపంటనువినియోగించుకుంటున్నాడు అదేంది అని ప్రశ్నిస్తే గ్రామస్తులను ఏం చేసుకుంటారో చేసుకోకుండా అని అని గ్రామస్తులపై దురుసుగా ప్రవర్తించిన మంగలి రాములు ఇట్టి విషయంపై శుక్రవారం నాడు చిక్ మధుర్ గ్రామస్తులు అందరు కలిసి ఆర్డీవోను సంప్రదించగా ఆర్డీవో సానుకూలంగా స్పందించి బాధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఆర్డీఓ హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనంత్ రెడ్డి . జనకంపేట శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచి శ్రీశైలం, వార్డు మెంబర్స్ నాగేష్, శివ గౌడ్, బ్రహ్మం, దాసరి రాములు, వీరారెడ్డి, పోలీస్ వీరారెడ్డి, బుర్ర సూచన్ రెడ్డి , మల్లేశం, సత్యనారాయణ, పట్లూరి అనిల్ రెడ్డి, నాగిరెడ్డి, మహీబ్, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# మహిళ బిల్లును వెంటనే అమలు చేయాలి

- మల్లెల ఉషారాణి



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశపెట్టడం శుభపరిణామం అని నిర్భయ ఫౌండర్ ప్రెసిడెంట్ అడ్వకేట్ మల్లెల ఉషారాణి అన్నారు. నిర్భయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు మహిళ బిల్లు ప్రవేశ పెట్టడంతో పని అయిపోయిందని అనుకోకుండా రాబోయే ఎన్నికల్లో 33% రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. బిల్లు అమలులోకి వచ్చిన రాకున్నా రాజకీయ పార్టీలన్ని ఐక్యంగా మహిళలకు 33% సీట్లు ఇచ్చి మహిళ ప్రాధాన్యతకు విలువ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ వాసర్ల నాగమణి, సోషల్ ఆక్టివిస్ట్ గెద్ద వీణ, నిర్భయ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ నల్లపు శిరీష, బండ రాగిణి, రమ్య అడ్వకేట్, నాగేందర్ హై కోర్ట్ అడ్వకేట్ దీప్తి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల లేఖలు తప్పు.

జిల్లా అధికారులే తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు.

సెంటర్ల తాళాలు పగలకొట్టి ఎం సంకేతాలు ఇస్తారు.?

సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు గత 12 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తప్పుడు ప్రచారం చేయడంలో అధికారులు అత్యుత్సాహం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. తోటి మహిళ ఉద్యోగులని చూడకుండా వేధింపులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. జిల్లాలు అంగన్వాడీ సెంటర్లను అధికారులే దొంగలుగా పగలకొట్టారని మండిపడ్డారు. సెంటర్ల తాళాలు పగలకొట్టడం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని, అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికలలో బుద్ధిచెప్తామని అన్నారు. ధీక్షలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, బలమని, అంగన్వాడీలు రాజ్యలక్ష్మి, మంగ, లత, రాణి, మంజుల, జాబీన, శ్యామల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భాదిత కుటుంబానికి బియ్యం అందజేత

మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మండలం ధర్మారం. బిట్టు పల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. కొయ్యల పెద్ద రాజయ్య, రాచకొండ రాజయ్య ఇటీవల చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సింగల్ విండో డైరెక్టర్ రవి కంటి సతీష్, బీసీ సెల్ మంథని మండల అధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్. ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు పుల్ల రవి, మాజీ సర్పంచులు దోరగొల్ల శ్రీనివాస్, గడ్డం రాజా గౌడ్. కొయ్యల మొండి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కొయ్యల దేవేందర్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి సమ్మయ్య, యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, పోగుల సాగర్ , గ్రామ శాఖ అధ్యక్షులు పోగుల మహేందర్, అక్కపాక శ్రీనివాస్. జనగాం సడవలి. పందుల ఓదెలు రాచకొండ రవి, రాచకొండ మల్లయ్య, మైనార్టీ సెల్ మంథని మండల అధ్యక్షులు ఆలిం ఖాన్,అరేల్లి కిరణ్ గౌడ్

# శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర దేవాలయంలోని వినాయకుడిని దర్శించుకున్న పుట్ట శైలజ



మంథని( ప్రశ్న న్యూస్) మంథనిలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర దేవాలయములో ప్రతి సంవత్సరం కన్నా భిన్నంగా ఈ సంవత్సరం గణనాధునికి సహస్ర పూజలతో పాటు శుక్రవారం రోజునగణపతి హెూమం ఘనంగా వై ఎఫ్. ఎస్. యూత్ ద్వారా నిర్వహింపబడింది. ఈ గణనాథుని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ దర్శించుకొని మంథని నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని వారు కోరుకున్నారు ఆమెతోపాటు మంథని మహిళా కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ నుండి పోస్టల్ ఆఫీస్ తరలింపుపై కాంగ్రెస్ ఆందోళనలు

**రాస్తారోకోకు దిగిన పీసీసీ నేతలు మ్యాడం బాలకృష్ణ సుప్రబాతరావు,**
**సిద్దిపేటకు కార్యాలయం తరలిస్తున్నారంటూ ఆరోపణలు**
**మంత్రి హరీష్, ఎంపీ ప్రభాకర్ రెడ్డి,**
**ఎమ్మెల్యే పద్మ తీరుపై తీవ్ర అభ్యంతరం**
**కార్యాలయం తరలించవద్దని డివిజనల్ మేనేజర్ కు వినతి పత్రం**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ నుండి మరో కార్యాలయం తరలింపునకు రంగం సిద్దమైంది. సుమారు 18 ప్రధాన కార్యాలయాలకు సిద్దిపేటకు ఇప్పటికే తరలిపోగా, తాజాగా పోస్టల్ డివిజనల్ కార్యాలయం కూడా మెదక్ నుండి తరలిస్తున్నారనే వార్తలు జిల్లాలో ప్రకంపనలు రేపుతున్నాయి. ఈ అంశంపై శుక్రవారంనాడు కాంగ్రెస్ పార్టీ ఆందోళనలకు దిగింది. పీసీసీ నేతలు సుప్రబాతరావు, మ్యాడం బాలక్రిష్ణ మెదక్ లోని హెడ్ పోస్టాఫీసు ముందు భారీ అందోళనలకు దిగారు. వందలాదిగా వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఎక్కడికక్కడా వాహనాలను రాకపోకలను అడ్డుకున్నారు. ఈ అందోళనలతో భారీగా ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ నిరసన చేపట్టారు. మంత్రి హరీష్, ఎంపీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. పోస్టల్ డివిజల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. ఇక్కడి నుండి కార్యాలయం తరలించవద్దని విజ్ఞప్తి చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కార్యకర్తలను పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం కాంగ్రెస్ నేతలను సొంత పూచికత్తు విడుదల చేశారు. ఇందిరమ్మ ఇస్తే.. హరీష్ ఎత్తుకెళ్తున్నాడు పీసీసీ నేతల ఆరోపణలు దివంగత ప్రధాని ఇందిరాగాంధీ మెదక్ లో పోస్టల్ డివిజనల్ కార్యాలయాన్ని మంజూరు చేసి అద్భుతమైన భవనం కట్టించారని, ఆ కార్యాలయాన్ని సిద్దిపేటకు తరలించాలని మంత్రి హరీష్ రావు కుట్ర పూరిత వైఖరికి తెరలేపారని పీసీసీ నేతలు చౌదరి సుప్రబాతరావు, మ్యాడం బాలక్రిష్ణ ఆరోపించారు. ఈ మేరకు వారు విలేఖర్లతో మాట్లాడుతూ మెదక్ నుండి అనేక కార్యాలయాలను ఇప్పటికే తరలించారని, ఇందిరమ్మ ఇచ్చిన పోస్టాఫీసుపై కన్నేసి దానిని కూడా తరలిస్తున్నారని మండిపడ్డారు. పోస్టల్ డివిజనల్ కార్యాలయ తరలింపుపై మెదక్ ఎంపీ ప్రభాకర్ రెడ్డి ద్వారా తీవ్ర ఒత్తిడి, కుట్ర జరుగుతుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థ వైఖరి వలన మెదక్ నుండి కార్యాలయాలు ఒక్కొక్కటిగా తరలిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో భవిష్యత్ లో మరిన్ని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా %ాజ% సెల్ అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హఫీజ్ మొల్సబ్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ లు శివకుమార్, ప్రసాద్ గౌడ్ రాయిన్ పల్లి ఎంపీటీసీ శ్రీహరి, సీనియర్ నాయకులు పంతులు బుమన్న, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు డాకి స్వామి, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు భారత్ గౌడ్, అనుదీప్ (విక్కీ), అసెంబ్లీ యువజన జనరల్ సెక్రటరీ సంతాప్ప, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, చిన్న శంకరంపేట్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాదూర్ నవీన్, సంజీవ్, అల్లాడి వెంకటేష్, కడియాల మల్లేష్, కోర్విపల్లి రాంచంధర్, బోగాడా భూపతిపూర్ సంజీవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీశేలం, మహిపాల్, నాగేందర్, గౌతమ్, సంపత్, చింటూ, లడ్డు, కిషన్, కోటి రాజు, మధుసుధన్, వెంకటేష్, బిక్షపతి, మహేష్, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం
## బారీగా చేరుతున్న కాంగ్రెస్శ్రేణులు



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని, ముత్తారం, మల్హర్, కాటారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా మహాదేవ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. మంథని పట్టణంలోని రాజగృహ లో మంథని భీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, ఖాయమని తెలిపారు.

# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జగిత్యాల పట్టణ పోలీసులు సూచన**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం నాడు జగిత్యాల పట్టణ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేసే సూచనలు జారీ చేశారు. ఇటీవల కాలంలో పలు ప్రాంతాలలో దొంగతనాలు జరిగాయని, గుర్తు తెలియని దొంగలు దొంగతనాలు చేసేవారు ఎక్కువగా సంచరిస్తున్నట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇంటికి తాళం వేసి దూర ప్రయాణాలు చేసినప్పుడు తమ ఆస్తులను కాపాడుకునేందుకు పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని తెలిపారు. బ్యాంకులో డబ్బులు డ్రా చేసి తీసుకెళ్లే సమయంలో అతి జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ వద్ద ఉన్న డబ్బులను బైక్ ముందు ప్యాకెట్ లేదా డిక్కీలో పెట్టినప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.ఇండ్ల ముందు సీసీ కెమెరాలను అమర్చడం ద్వారా దొంగతనలను నివారించవచ్చని, అందరూ తమ ఇంటి చుట్టూ సీసీ కెమెరాలకు అమర్చుకోవాలని తెలిపారు.ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా 100 డయల్ కి కాల్ చేయాలని పేర్కొన్నారు.సైకిళ్ళ సైడ్ బాక్స్ లలో మరియు బండి కవర్లలో స్కూటీ డిక్కీలలో పెట్టినటువంటి డబ్బులు కానీ నగలు కానీ ఇతర విలువైన వస్తువులు కానీ దొంగిలించుకొని వెళ్తున్నారని, బండి బ్యాగులో లేదా సైడ్ బాక్స్ లల్లో నగలు లేదా నగదు పెట్టి లాక్ వేసినప్పటికీ కూడా దొంగలు అట్టి వాటిని గమనించి దగ్గర ఉన్న పనిముట్లు ఉపయోగించి లోపల పెట్టుకున్న నగదు దొంగిలిస్తున్నారని వివరించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి జాగ్రత్తగా ఉండగలరు ఎలాంటి నగలు, నగదు అయిన కూడా మీ వెంటే తీసుకొని జాగ్రత్తగా పట్టుకొని వెళ్లగలరని సూచించారు. మీ విలువైన వస్తువులు, నగదు వాహన డిక్కీలలో గాని సైడ్ బాక్సులలో గాని పెట్టి వాహనాలను ఎక్కడా కూడా పార్కింగ్ చేయరాదన్నారు. తమనగలు నగదు విషయంలో ప్రజలు ఏమరపాటు ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీకి గురి కాకుండా కాపాడుకోవచ్చని జగిత్యాల పట్టణ పోలీసులు సూచించారు.

# చంద్రబాబు అంటే జగన్ మోహన్ రెడ్డి కిభయం

**-ప్రజాస్వామ్యం జగన్ పాదాల కింద నలిగి పోయింది**
**-జగన్ పాలనలో పోలీసులు తీరు దారుణం**
**-మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



నెల్లూరు బ్యూరో(ప్రశ్న న్యూస్) అనేక ఆర్థిక, అవినీతి నేరాలకు పాల్పడి, ముఖ్యమంత్రి పేరుతో స్వేచ్ఛగా బయట తిరుగుతున్న జగన్మోహన్ రెడ్డి త్వరలో జైలుకెళ్లడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో ఒక్కఛాన్సంటూ ప్రాధేయపడడంతో, మార్పుకోరుకున్న ప్రజలు వైసీపీకి 151 స్థానాలలో గెలిపించి అధికారమిస్తే, రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి లేదని ధ్వజమెత్తారు. విధ్వంసం, ప్రతిపక్షాలను భయపెట్టడమే లక్ష్యంగా జగన్రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలకు వైసీపీ తెరలేపిందని, చంద్రబాబు అరెస్ట్ అందులో భాగమేనన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకురావడం, ఆర్థికనేరాల్లో జగన్ మోహన్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయమన్నారు.అనుమతులు లేకుండా వైకాపా నాయకులు అన్ని గ్రామాల్లోని చెరు వులు, ప్రభుత్వ భూముల్లో విచ్చలవిడిగా గ్రావెల్ తర లిస్తుంటే పట్టించుకోని పోలీసులు, సొంత పొలంలో నుంచి ఇళ్లకు గ్రావెల్ తరలిస్తున్న రైతులు, తెదేపా కార్యకర్తలపై దాడులు చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వైకాపా ప్రభుత్వంపై పోలీసులపై మండిపడ్డారు.ఎస్సీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న వెంకటాచలం సిఐ అంకమ్మరావు ను వెంటనే డిస్మిస్ చేయాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం కనుపూరు గ్రామానికి చెందిన వెంకటరమణయ్య అనే దళితుడిపై వెంకటాచలం సీఐ అంకమరావు దురుసుగా ప్రవర్తించి దాడి చేయడం దారుణమని అన్నారు..కుటుంబ వ్యక్తిగత విషయాల్లో సీఐ జోక్యం చేసుకొని అనారోగ్యంతో బాధపడుతున్న వెంకటరమణయ్య ను తీవ్రంగా కొట్టి గాయపరిచాడని...సీఐ అంకమరావు వైసీపీ నాయకుల కనుసనల్లో పనిచేస్తున్నారని ఆరోపించారు.. దళితులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని దళిత సంఘాలను ఐక్యం చేసుకొని పోలీస్ స్టేషన్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు... జిల్లా ఎస్పీ విచారించి బాధితుడు వెంకటరమణయ్య కు న్యాయం చేయాలని, ఘటనకు బాధ్యుడైన సీఐ అంకమరావును వెంటనే విధుల నుండి తొలగించాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.

# టిపీసీసీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వెంకట్ రాజ్ ఆధ్వర్యంలో అన్నదానం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)టిపీసీసీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ కంభం వెంకట్ రాజ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ ముదిరాజ్ సంఘం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కంభం



వెంకట్ రాజ్ కుమారుడు అంజన్ రాజ్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్నేశ్వరుడి కృపా కటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు నాగరాజు,ఉపాధ్యక్షులు జీ.పరమేష్,నీరుడి శ్రీరామ్, సర్పంచ్ బాబు యాదవ్,ఎంపీటీసీ రఘు,కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు ఆర్.మల్లారెడ్డి,నక్క మల్లికార్జున్,ఎన్.సౌమిత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మల్లెల కృష్ణ,తుపాకుల కృష్ణ,కోలా వెంకటేష్,ప్రభాకర్,సోమేశ్,దేవేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి పూజలో పాల్గొన్న డాక్టర్ ఎస్. మల్లారెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) బాచుపల్లి నందనవనం కాలనీలోని సాయి భాస్కర్ పెరల్ అపార్టుమెంట్ లో శుక్రవారం పుచ్చలపల్లి అజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గణపతి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారికి ఈ విధంగా విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం పట్ల అజయ్ కుమార్ రెడ్డిని డాక్టర్ మల్లారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. ఎమ్ ఆర్ ఎస్ రాజు, ఆకుల సతీశ్, డా. శ్రీనివాస గౌడ్, రామచంద్ర నాయక్, రమేశ్, కృష్ణా రెడ్డి, రఘు రెడ్డి, వీరేశ్, సాయికృష్ణా రెడ్డి, లింగారెడ్డి, రంగరాజు, లక్ష్మణ్ కిశోర్, సూర్య, సంతోష్, కిస్టారెడ్డి, అశోక్ మైలారం పాల్గొన్నారు.

## వర్మా బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలో వర్మ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల అధికంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అంగన్వాడి సమ్మె పై రాష్ట్ర ప్రభుత్వ అసత్య ప్రచారాలు ఆపాలి

**సిఐటియు జిల్లా నాయకులు బూడిద గణేష్**



మంథని( ప్రశ్న న్యూస్ )అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె 12 రోజులకు చేరుకున్నది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు పట్టుకొని సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. సమ్మె శిబిరంలో అంగన్వాడి ఉద్యోగులను ఉద్దేశించి బూడిద గణేష్ మాట్లాడుతూ అంగన్వాడి సమ్మెపై రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ అసత్య ప్రచారం చేయడం అన్యాయమన్నారు. పెరుగుతున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం చేయాలని అంగన్వాడీలు అడుగుతుంటే ఇతర రాష్ట్రాల కంటే మేము ఎక్కువ ఇస్తున్నామని అనడం సమస్యలను పక్కదారి పట్టించడానికినని అన్నారు పాండిచ్చేరి తమిళనాడు రాష్ట్రాలలో అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు తెలంగాణ కంటే ఎక్కువగా ఉన్నాయని అదే విధంగా కేరళలో అంగన్వాడి ఉద్యోగులకు ప్రత్యేకమైన వెల్ఫేర్ బోర్డును అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పండగ బోనస్ ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇస్తుందని అన్నారు అస్సాం కర్ణాటక మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో రిటైర్మెంట్ బెనిఫిట్ 4 లక్షలకు పైగా ఉందని అన్నారు .సమస్యను ఒక వేతనం చుట్టూ మాత్రమే తిప్పుతూ ప్రజలలో అంగన్వాడి ఉద్యోగుల సమ్మె పట్ల తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకొని అంగన్వాడి ఉద్యోగుల సమ్మె పట్ల సానుకూలంగా వ్యవహరించి నాయకత్వాన్ని చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సులోచన శోభ కృష్ణకుమారి హరిత సుగుణ రాజలక్ష్మి భాగ్య శారద అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# చిన్నక్రాంతి కాలనీ గణపతి మండపంలో వైభవంగా కుంకుమార్చన



బోడుప్పల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ చిన్న క్రాంతి కాలనీలో కుంకుమార్చన వైభవోపేతంగా జరిగింది.గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వేదమంత్రోచ్ఛారణల నడుమ వినాయక మండపంలో కుంకుమార్చన పూజ శుక్రవారం నిర్వహించారు.చిన్నక్రాంతి కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుంకుమార్చన కార్యక్రమానికి కాలనీ మహిళలతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.ప్రధానార్చకుల వేద మంత్రాలతో మండపం మార్మోగింది. అనంతరం గణేష్ ఉత్సవ



కమిటీ సభ్యులు మాట్లాడాతూ ఆదివారం జి ఎన్ కే కన్స్ట్రక్షన్ అద్వర్యంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున చిన్నక్రాంతి కాలనీ వాసులు అందరూ పాల్గొని అన్నదాన కార్యమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి ఎన్ కే కన్స్ట్రక్షన్ ఆదినేత గొరిగె నర్సింహ కురుమ, నిలుగొండ వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, బాపురాజు, యాదగిరి గౌడ్, రామరాజు పటేల్, ప్రవీణ్ కురుమ, శివ పటేల్ , సతీష్ కురుమ,విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

**- ఆందోళనలు వాయిదా**
**-తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఉద్యోగుల జేఏసీ**

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ వైద్యవిధాన పరిషత్ లో నెలకొన్న ఉద్యోగుల సమస్య పరిష్కార దిశగా శుక్రవారం తెలంగాణ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్.జె.అజయ్ కుమార్ చొరువతో టీఎస్ఎంఎస్ఐడిసీ చైర్మెన్ ఎర్రోల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీష్ రావుతో జరిగిన చర్చలు ఫలవంత అయ్యాయని తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఉద్యోగుల జేఏసి నాయకులు తెలిపారు. ముఖ్యంగా ఈ చర్చల్లో వైద్య విధాన పరిషత్ ను ప్రభుత్వ సంస్థగా మార్చుటకు అంగీకరిస్తు అతి తొందరలో ఈ సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని తెలిపారు. 317 జీఓ ఇంప్లిమెంట్ చేయడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించి వెంటనే సమస్య పరిష్కరిస్తానని, అలాగే కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పదోన్నతులు ఇవ్వడానికి వెంటనే చర్యలు చేపడతామని, కోత్తగా రెండు డిసీహెచ్ఎస్ పోస్టులు క్రియేట్ చేయించడానికి అంగీకరించారని తెలిపారు. కాంట్రాక్ట్, పోరుగు సేవల ఉద్యోగులకు కాలంలో నెల నెల జీతాలు



ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాలుగో తరగతి ఉద్యోగులకు ఇన్ సర్వీస్ ట్రైనింగ్ సదుపాయం కల్పించి పదోన్నతులు ఇచ్చేందుకు ఇవ్వడానికి అంగీకరించారని తెలిపారు.

### నిరసన ప్రదర్శనలు వాయిదా

వైద్యఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్ రావుతో జరిగిన చర్చలు సఫలీకృతం అయినందున నిరసన కార్యక్రమాలు అలాగే 10 అక్టోబర్ 2023న జరపతలపెట్టిన మహాధర్నాలను ఉపసంహరించుకోవడం జరిగిందని జేఏసీ నాయకులు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి తన సహాయ



సహకారాలను అందిస్తు వైద్యారోగ్యశాఖ మంత్రితో చర్చలు జరిపేందుకు చోరవ చూపిన తెలంగాణ వైద్యవిధాన పరిషత్ కమీషనర్ డాక్టర్.జె.అజయ్ కుమార్ కు జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ రావూఫ్, నల్ల సోమమల్లన్న, వట్టి మరియమ్మ, సత్యనారాయణరెడ్డి, ఇందిరా శ్రీ లక్ష్మీ, భూలక్ష్మి, ఆదిలక్ష్మి, మధుసూదన్ రెడ్డి, బైరపాక శ్రీనివాస్, పిడుగు రాజేశ్, ఏ అరుణ్, క్రిస్టఫర్, తదితరులు పాల్గోన్నారు.

## బాలకృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

**-శాసనసభలో ఇష్టానుసారం మాట్లాడటం సరికాదు**
**-వైసీపీ నేతలపై కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఫైర్**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేల పై తీవ్ర స్థాయిలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభలో తెలుగుదేశం పార్టీ సంఖ్య తక్కువ ఉందని టిడిపి నాయకులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న వైసిపి నాయకులను అడ్డుకున్న బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. మంత్రి నారాయణస్వామిని బ్రతుకేంటో మాకు తెలుసు అని బస్టాండ్ లో ఫిట్ ప్యాకెట్ కొట్టే బ్రతుకు నీది బాలకృష్ణని విమర్శించే స్థాయి నీకు లేదని ఆయన అన్నారు. మీకు దమ్ముంటే ప్రజల్లోకి వచ్చి బాలకృష్ణ విమర్శించాలని అప్పుడు ప్రజలే మీకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గంట అరగంట మంత్రి అంబటి రాంబాబు అని ఎద్దేవా చేశారు. బాలకృష్ణవి పెట్టుడు మీసాలు కాదు దమ్మున్న మీసాలు అని ఆయన పేర్కొన్నారు. కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అసెంబ్లీలో ఎలా మాట్లాడాలో నేర్చుకో అని బాలకృష్ణని విమర్శిస్తే తోలు తీస్తామని హెచ్చరించారు.

## నలుగురి ప్రాణాలు కాపాడిన పోలీసులు

**సముద్ర తీరంలో అజాగ్రత్తలు వద్దు ఎస్పీ వకుల్ జిందాల్**



బాపట్ల (ప్రశ్న న్యూస్) సముద్రతీరంలో మునిగిపోతున్న నలుగురు మహిళలను కాపాడిన పోలీస్ సిబ్బంది సేవలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు వెలువెత్తుతున్నాయి. బాపట్ల జిల్లా వాడరేవు సముద్ర తీరంలో చోటు చేసుకున్న ఘటనతోపోలీస్ సిబ్బంది అప్రమత్తత వలన నిలిచిన నిండుప్రాణాలు అనే కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన యాత్రికులు, యాత్రికుల రక్షణ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన యాత్రికులు, కుటుంబ సభ్యులు. పోలీస్ సిబ్బంది అప్రమత్తత వలన నాలుగు నిండు ప్రాణాలు నిలిచాయి. గురువారం సాయంత్రం బాపట్ల జిల్లా వాడరేవు సముద్ర తీరంలో నలుగురు మహిళలు సముద్రంలో మునిగిపోతుండగా ఆ ప్రదేశంలో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి వారి ప్రాణాలను కాపాడినారు. వివరాలలోకి వెళితే బాపట్ల జిల్లాలో సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లకు యాత్రికులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు. ప్రస్తుతం వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేయడానికి జిల్లాలోనే కాక ఇతర జిల్లాల నుండి కూడా ఎక్కువ సంఖ్యలో భక్తులు సముద్ర తీర ప్రాంతాలకు వస్తూ ఉండడంతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ మెరైన్ అధికారులు సంయుక్తంగా సముద్ర తీరం వెంబడ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినారు. కొత్తపట్నం మెరైన్ సిఐ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎస్సై పి.సుబ్బారావు ఆధ్వర్యంలో వాడరేవు సముద్రతీరంలో పోలీస్ మెరైన్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 21 సాయంత్రం సమయంలో చిలకలూరిపేట నుండి చీరాల వాడరేవుకు వినాయకుని నిమజ్జనం నిమిత్తం వచ్చిన భక్తులలో నలుగురు మహిళలు సముద్రంలో స్నానం చేస్తూ ఉండగా ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి వారు సముద్రంలో మునిగిపోతు ఆహాకారాలు చేస్తుండగా అది గమనించిన మెరైన్ పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి హెడ్ కానిస్టేబుల్ ఎస్. ప్రసాద్, కానిస్టేబుల్ ఎస్.చిరంజీవి, ఏ.నరేష్, హొంగార్డ్ వి.పోతురాజు లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రెప్పపాటులో సముద్రంలోకి దూకి మునిగిపోతున్న నలుగురు మహిళలను రక్షించి ఒడ్డుకు చేర్చి వారి బంధువులకు అప్పగించినారు.

## ఘనంగా గణనాధునికి పూజలు



అచ్చంపేట (ప్రశ్నాన్యూస్) గణేష్ నవరాత్రుల్లో భాగంగా అచ్చంపేట పట్టణంలో వినాయక పూజలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన మండపాలలో కొలువైన గణనాథులకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజాధికాలను నిర్వహిస్తు వినాయకుని పట్ల తమకున్న భక్తిభావాన్ని నిరూపించు కుంటున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం జరిగే పూజా కార్యక్రమాలను నిర్వహిస్తుండగా మండపాలకు భక్తుల తాకిడి సాయంత్రం పూజలకు అధికంగా ఉండడం విశేషం. పట్టణంలోని వీధులు, ప్రధాన రోడ్లు రంగు రంగుల విద్యుత్ దీపాల తోరణాలతో కళకళలాడుచున్నాయి. పూజా కార్యక్రమాల అనంతరం మండపాల వద్ద పలు సంస్కృతిక కార్యక్రమాలు, కోలాటలు నిర్వహిచడంతో కోలాహలంగా మారి పిల్లలు, పెద్దలలో ఉత్సాహం ఉరకలేస్తుంది. ఇక ప్రతి రోజు సాయంత్రం జరిగే పూజా కార్యక్రమాలలో పాల్గొనేందుకు భక్తులు ఉత్సాహం చూపుతు కుటుంబ సమేతంగా గణేష్ పూజా కార్యక్రమాలలో పాల్గొంటు స్వామి కృపకు పాత్రులవుచున్నారు.స్థానిక శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఇంద్రకంటి. అలివేలు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## నిపుణుల సూచనలు పాటించాలి

**-పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఉమా మహేశ్వరి**




నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) గొర్రెల పెంపకం దారులు నిపుణుల సలహాలను పాటించి లాభాలు పొందాలని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఉమా మహేశ్వరి అన్నారు. శుక్రవారం గూడూరు సాధుపేట సెంటర్లో ఉన్న పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పాడి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ జీవాలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. పాకలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే దగ్గరలో ఉన్న పశు వైద్యులను సంప్రదించాలన్నారు. వైద్య నిపుణుల సూచనలు, సలహాలను పాటిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఉప సంచాలకులు మృణాళిని మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరంలో వంద మందికి పైగా పాడి రైతులు హాజరై సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, ఆయా సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. అనంతరం జీవాలు వ్యాధుల బారిన పడకుండా డాక్టర్స్ వెట్ ఫార్మా కంపెనీ మందులను ఉచితంగా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ పరిధిలోని పశు వైద్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండల్ గా మారబోతున్న గ్రామం రామడుగు ప్రాజెక్ట్




ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ లోని రామడుగు ప్రాజెక్ట్ ను మండలం చేయుటకు ప్రతిపాదనలుఏడు గ్రామాలతో రామడ్గు ప్రాజెక్ట్ ను మండలంగా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం ఒప్పుకున్నట్టు. తేలిసింది. రామడుగు ప్రాజెక్ట్ మండలం ఏర్పాటుకు ప్రాథమిక నోటీస్ ఇవ్వడం జరిగింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజుల గడువు ఇచ్చిన ప్రభుత్వం.

## మద్దుల్ క్రాసింగ్ వద్ద చిరుత సంచలనం ప్రయాణికులు భయాందోళన



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల మద్దుల్ ఆటవి ప్రాంతంలో ఉదయం 10 గంటలకు రోడ్డు దాటుతూ కనిపించిన చిరుత ప్రయాణికులు భయాందోళన గురవుతున్నారు ప్రయాణికులు దగ్గరలో ఉన్న ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలియజేశారు తెలుసుకున్న ఫారెస్ట్ అధికారుల. పై అధికారులకు సమాచారం అందించి వెంటనే ఏ ప్రాంతంలో తిరుగుతుందో అని దాని కాలు ముద్రల కోసం వెతికారు అయితే వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పులులు మూడు ఉన్నాయన్న సమాచారం కరెక్టే కాబట్టి ప్రయాణికులు వేగం తగ్గించి చుట్టుపక్కల చూస్తూ ప్రయాణించాలని ఫారెస్ట్ అధికారులు బిట్ ఆఫీసర్ ప్రవీణ్, ప్రణయ్ స్పెసల్ పోర్స్, వాచర్ బాబన్న,ప్రవీణ్ అంటున్నారు. పులులు ఉన్నాయి కానీ రాత్రిపూట తిరుగుతాయని ఇప్పుడు పొద్దున తిరగడం మొదటిసారి ప్రయాణికులు భయాందోళన గురవుతారని రక్షణ నిమిత్తం బీట్ అధికారులు ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు. ఏదైతే లక్ష్మీనరసింహస్వామి మబ్బుల్ అటవీ ప్రాంతమంతా వారి ఆధీనంలో ఉన్నట్టుగా ప్రయాణికులు భయపడాల్సిన అవసరం లేదని హిమచందన ఎఫ్ఆర్ఓ తెలియజేశారు.

## ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

**లంచం ఇచ్చినవాళ్ళకి,అధికార పార్టీలో పనిచేసేవారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తున్నారు**
**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికేతరులకు కేటాయించడం అన్యాయం-మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**



కాప్రా (ప్రశ్నన్యూస్)డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయంటూ బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్. శుక్రవారం చెర్లపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు చెందవలసిన ఇండ్లను బిఆరెస్ నాయకులు అమ్ముకుంటున్నారని,అధికార పార్టీలో పనిచేసే వారికి ఇండ్లు ఇవ్వడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేసారు.స్థానికులకే కేటాయిస్తామన్న ప్రభుత్వం,స్థానికుల నోట్లో మట్టి కొట్టి వేరే వారికి కేటాయించడం ఏంటని ప్రశ్నించారు.కలెక్టర్ కార్యాలయంలో డ్రా తీయకుండా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో,కార్పొరేటర్ కనుసన్నల్లో డ్రాతీసి నాటకాలు ఆడుతున్నారని అన్నారు. రాబోయే 48గంటల్లో కార్యాచరణ ప్రకటిస్తామని,ఇండ్లురాని నిరుపేదలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కబ్జా చేయడానికి మార్చ్ నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ పబ్లిసిటీ కన్వీనర్ కొమ్ము నర్సింగ్ రావు,చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు డి నాదం, ఉప్పల్ అసెంబ్లీ బిజెపి అధికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు మహమ్మద్,ఉప్పల్ అసెంబ్లీ మహిళా మోర్చా కో కన్వనర్ నాగమణి ,చర్లపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్ ,చర్లపల్లి డివిజన్ యువమోర్చా అధ్యక్షులు వి రాంబాబు ,చర్లపల్లి డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు చంద్రకళ ,సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి,బి వెంకటేష్ ,అబ్బయ్య,అప్పి నాయి, లక్ష్మీనారాయణ గౌడ్ , ఇందిరమ్మ కాలనీ, అంబేద్కర్ నగర్, భరత్ నగర్ చిన్నచర్లపల్లి,పెద్ద చర్లపల్ల వివిద కాలనీవాసులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యవతి రాథోడ్ ను కలిసిన బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్)రాష్ట్ర గిరిజనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, కౌకొండ జగన్, నిదనకవి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిపో,మేడ్చల్ చెక్పోస్ట్ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు నిలిపివేత

**వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి**
**విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్**



మేడ్చల్(ప్రశ్న న్యూస్)వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సిఐ హనుమాన్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం,మేడ్చల్ బస్ డిపో,మేడ్చల్ చెక్ పోస్ట్ ప్రాంతాలలో సర్వీస్ రోడ్డు తొలగించడంతో వాహనదారులు హెల్మెట్ లేకుండ ట్రిపుల్ రైడింగ్ చేస్తూ రాంగ్ రూట్లో వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన తెలిపారు...వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలకు గురికకూడదని సిఐ సూచించారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్హత కలిగిన ఎవ్వరికైనా డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే తనను సంప్రదించాలని, డ్రైవింగ్ వచ్చి ఉంటే వారికి లైసెన్సులు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సిఐ హనుమాన్ గౌడ్ తెలిపారు

## బీకేఎంయూ జిల్లా కార్యదర్శిగా ప్రభాకర్



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) తిరుపతి జిల్లా బీకేఎంయూ ప్రధాన కార్యదర్శిగా సీహెచ్. ప్రభాకర్ ఎంపికయ్యారు. బీకేఎంయూ జిల్లా నిర్మాణ మహాసభలు కాళహస్తి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీకి ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ ప్రభాకర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే. నారాయణ, ఎంబేటి చంద్రయ్య బీకేఎంయూ జిల్లా కార్యదర్శిగా ఎంపికైన సీహెచ్. ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్పల్లి ఎన్సీడీసీ ఎఫ్ పి ఓ ఏకగ్రీవంగా ఎన్నిక



ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎన్సీడీసీ ఎఫ్పిఓ.రెండవ సంవత్సరానికి చేరుకున్నారు ఈ రైతు సంఘానికి ఎన్నికలు నిర్వహించగా నూతనంగా కమిటీ అధ్యక్షుడు జిర్ర మైపాల్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండల సాయి రెడ్డి పాల్గొని నూతన కమిటీని ఏర్పాటు చేసి ఇందులో ఇంకా పూర్తిస్థాయిలో మెంబర్షిప్ జరిగితే మనం కట్టే 2000 మరో రెండు వేలు కేంద్ర గవర్నమెంట్ ఉచితంగా గ్రాంట్ కింద ఇస్తుంది అలా ఈ సంఘంలో 350 నుంచి 750 వరకు మెంబర్స్ ఉంటే బైలా ప్రకారం ఈ సంఘానికి గుర్తింపు వస్తుంది గుర్తింపు వచ్చిన తర్వాత ఏ వ్యాపారమైన వ్యవసాయ సంబంధిత వస్తువులు కొనుగోలైన వరి కొనుగోలు కేంద్రాలైన నిర్మించుకోవచ్చు ఎందుకంటే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉంటారు మనం చట్ట ప్రకారం ముందుకు వెళితే రైతులు లాభాలు పొందుతారు.ఎన్సీడీసీ ధర్పల్లి సొసైటీ అధ్యక్షులు జెర్ర మైపాల్ యాదవ్ మాట్లాడుతూ మనం చేయవలసిందిగా ఈ సంఘంలో పూర్తిస్థాయి మెంబర్లను చేర్పించి తొందర్లో మన అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటే మంచిదని అన్నారు మనం 2000 కడితే 2000 కలిపి సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తుంది కాబట్టి 350 మందిని సంఘంలో చేర్పించి ఈ లబ్ధిని పొందవచ్చని అన్నారు డైరెక్టర్స్ ను కూడా కొత్తగా ఎన్నుకోవడం జరిగింది వారందరికీ శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో కొండేల సాయి రెడ్డి, జీర్ర మైపాల్ యాదవ్, ఉపాధ్యక్షులుగా కల్లేడ మోహన్ రెడ్డి, కార్యదర్శి భేతి లోకేష్ రెడ్డి, కోశాధికారి నల్ల పెంటయ్య, తదితరులు ఎన్నికయ్యారనీ సీఈవో సుజాత

# ఇద్దరు మావోయిస్టు కొరియర్స్ అరెస్ట్

## పేలుడు పదార్థాలు స్వాధీనం



వాజేడు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వాజేడు మండలంలో ఇద్దరు మావోయిస్టు కొరియర్లను అరెస్టు చేసినట్టు వెంకటాపురం సీఐ బండారి కుమార్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు నిన్న సాయంత్రం వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని జగన్నాథపురం వై జంక్షన్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏటురునాగారం నుంచి వెంకటాపురం వెళ్లే ప్యాసింజర్ ఆటోలో ఇద్దరి వ్య క్తుల వద్ద బ్యాగ్ అనుమానాస్పదంగా ఉండడంతో సోదాలు చేసినట్టు చెప్పారు ఆ బ్యాగ్ లో ప్రెషర్ బాంబ్ తయారీకి కావలసిన పేలుడు సామాగ్రి కార్డెక్స్ వైర్ డిటోనేటర్ లు బ్యాటరీలు లభ్యమయ్యాయని తెలిపారు ఇద్దరు వ్యక్తులను మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గ్రామానికి చెందిన కలువల ఐలమ్మ అలియాస్ మీన (ల్యాబ్ టెక్నీషియన్) జయశంకర్ భూపాలపల్లి మండలం నాగారం గ్రామానికి చెందిన ఆలూరి దేవేందర్ రెడ్డి (లారీ ఓనర్)గా గుర్తించినట్టు తెలిపారు వీరు గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీ కొరియర్స్ గా పని చే స్తున్నట్టు అంగీకరించారు. వెంటనే వారిరువురిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు

# రాంపురం గ్రామంలో మురుగునీడితో ప్రజల అవస్థలు

**ఎన్నిసార్లు చెప్పినా సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ పట్టించుకోవట్లేదని బాధితుల ఆవేదన**



వాజేడు (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పేరూరు గ్రామపంచాయతీ రాంపురం గ్రామంలోని ముదురుకోళ్ల వీరమ్మ కుటుంబాలు గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు సదరు వ్యక్తులు నివసిస్తున్న ప్రాంతం పల్లపు ప్రాంతం అవడం చేత ఊరిలోని మురుగు నీరు అంతా వీరి ఇంటి పక్కన ఉండి తరలిపోతుంది డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం చేత మురుగునీరు తమ ఇళ్లల్లోకి వస్తుందని బాధితులు ఎన్నిసార్లు పంచాయతీ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ కి మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని బాధితులు మీడియాని ఆశ్రయించారు సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి మురుగునీటి బాధనుండి మా కుటుంబాలను మమ్మల్ని కాపాడాలని మురుగునీరు వాకిళ్లలో నిలువ ఉండటం చేత అనేక రోగాల బారిన పడి అవస్థలు పడుతున్నామని సత్వరమే చర్యలు చేపట్టి మమ్ము కాపాడాలని రాంపురం ప్రజలు కోరుతున్నారు.

# గణేశుడికి ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీ వినాయక మండపం దగ్గర వినాయక చవితి నుంచి ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అని చాటి చెప్పడానికి పలు రాష్ట్రాల పెళ్ళి సాంప్రదాయాల ప్రదర్శనలో భాగంగా కాలనీ ఆడపడుచులు పలు రాష్ట్రాల పెళ్ళికూతురు వేషధారణలు ప్రదర్శించారు. అనంతరం దోమల వలన వచ్చే రోగాలు, ఇతర నష్టాలను గురించిన హాస్య నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం కాలనీ అధ్యక్షుడు సుభాష్, ఇతర కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును

# పార్లమెంట్‌లో అమోదించాలి

**- ఎమ్మార్పీఎస్ ధర్నా**



**తిరుపతి** ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన మాదిగ కులానికి చెందిన వారిని ఒక ఓటు బ్యాంకుగా చూడడం సమంజసం కాదని ఎం.అర్.పి.ఎస్ తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంద పెంచలయ్య మాదిగ ఆగ్రహించారు.ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో అమోదించాలంటు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ కె వెంకటరమణారెడ్డికి ఆర్జి ఇచ్చారు.ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ నాయకులు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్ ఆమోదించాలి అంటూ 15 రోజులుగా అన్ని జిల్లాలలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో పార్లమెంట్ సమావేశాలు చివరి రోజు కావడంతో ప్రతి జిల్లాలోని కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఎం.అర్.పి.ఎస్ తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంద పెంచలయ్య మాదిగ తిరుపతి కలెక్టరేట్ వద్ద మాట్లాడుతూ ఎన్నో ఏళ్లతరబడి పొరాట పటిమతో ఉద్యమాన్ని కోనసాగిస్తున్న తమ శ్రమను గుర్తించి వర్గీకరణ బిల్లుకు అమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు తగు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీలకు తగు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ఒక్కటే ఏకైక మార్గం అంటూ అభిప్రాయపడ్డారు. మాకు తగిన విధంగా న్యాయం జరగని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఒకానొక సందర్భంలో పోలీసులకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు స్వల్ప ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంద పెంచలయ్య మాదిగ, కో- ఇంచార్జ్ రాధాకృష్ణ, పులి కుంట్ల గోపి మాదిగ, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు రాజేంద్ర మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, తురక అమర్నాథ్ వడ్డెర, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలలో మున్సిపల్ కార్మికుల సమస్యలను చర్చించాలి

**- మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త సమ్మె తప్పదు**

**- ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె. నాగేంద్రబాబు**

**బద్వేలు** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలలో మున్సిపల్ కార్మికుల సమస్యలను చర్చించాలని




డిమాండ్ చేస్తూ స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రిప్రతిపక్షనేతగా పాదయాత్ర సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా మున్సిపల్ కాంట్రాక్ట్ -అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఇచ్చిన హామీల మేరకు పని చేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్సులు అమలు చేయాలని, స్కిల్డ్,సెమి స్కిల్డ్ పద్ధతులలో వేతనాలు చెల్లించాలని, పర్మినెంట్ ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపిఎస్ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెరుగుతున్న పట్టణాల విస్తీర్ణం జనాభా దృష్ట్యా పనిచేస్తున్న కార్మికుల సంఖ్యను పెంచాలని, కోవిడ్ -19 కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని తదితర న్యాయమైన సమస్యలను రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె తప్పదని ఈ సమ్మె ద్వారా రాష్ట్రంలో తలెత్తే ప్రజారోగ్య సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సిఐటియు పట్టణ కో కన్వీనర్ పిసి కొండయ్య, యూనియన్ పట్టణ అధ్యక్షుడు పులి శాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, నాగరపు సత్యరాజు, కోశాధికారి కాలువ శివకుమార్, కార్యదర్శులు నేలటూరి పాలయ్య, బద్వేల్ ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య ఇండ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి





**తిరుపతి** మానవసేవే మాధవసేవ అని నేను గట్టిగా నమ్ముతాను అని తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రారెడ్డి అన్నారు. తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆర్ కే కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన వినాయక స్వామి విగ్రహాన్ని కె రామచంద్రారెడ్డి సందర్శించారు. వినాయక విగ్రహం ఏర్పాటుచేసిన కమిటీ వారు కే రామచంద్రారెడ్డిని ఆహ్వానించారు. వినాయక స్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కె రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుచానూరులోని ప్రజలందరూ ఆ గజాననుని ఆశీర్వాదం పొందాలని కోరారు. కుల మత వర్ణ భాష బేధాలు లేకుండా తిరుచానూరులో ప్రజలందరూ వినాయక చవితిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో యోగిమల్లవరం పరాసరేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీధర్ రెడ్డి . వార్డు మెంబర్ లోకేష్ రెడ్డి తిరుచానూరు ఎం.పి.టి. సి సుబ్రహ్మణ్యం రెడ్డి ,ఎం.పి.టి.సి కె.నరేష్ రెడ్డి బ్రాహ్మణపట్టు ఎం.పి.టి. సి బి.యోగనందరెడ్డి గ వార్డు మెంబర్లు మునేంద్ర రాయల్ ,చంద్రశేఖర్ ఆజాద్, ఆర్ ఆర్ యూత్ ఔ సి.ఎస్.ఆర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో ఆధ్వర్యంలో

# నల్లబ్యాడ్జీలతో నిరసన



**డోన్** డోన్ పాతపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం మధ్యాహ్నం విరామం సమయంలో నల్లబ్యాడ్జీలతో సిపిఎస్ రద్దుకోసం నిరసన తెలిపారు, ఈ సందర్భంగాడోన్ ఫ్యాప్టో చైర్మన్ వెంకట రమణ, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కన్వీనర్ వెంకట సుబ్బారెడ్డి, కో కన్వీనర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు మూడున్నర లక్షల మంది ఉద్యోగులకు సంబంధించి ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాటి ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్రలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని మేము అధికారంలోకి వచ్చిన ఒక వారంలోపే అమలు చేస్తామని చెప్పి, కమిటీలతో కాలయాపన చేసి చివరకు జిపిఎస్ అమలు చేస్తామనీ, అందుకు అనుగుణంగా మంత్రి మండలి లో జిపిఎస్ బిల్లుకు ఆమోదం తెలపడానికి నిరసనగా రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం ఉద్యమ కార్యచరణను ప్రకటించిందని, అందులో భాగంగా నేడు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపడం జరిగిందన్నారు, పాత పెన్షన్ విధానం (ఓ పి యస్ ) సాధించే వరకు పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు.

శనివారం ఉపాధ్యాయులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనారన్నారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివ ప్రసాద్, సుబ్బారెడ్డి, లక్ష్మీ కాంత రెడ్డి,అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, భూకాంతరెడ్డి, శ్రీనివాసులు, రఘు నాథ్, ఎస్తేరమ్మ, మధుసూదన్ రెడ్డి,రాధ,జయ సుబ్బారాయుడు, శ్రీనివాసులు, మద్దిలేటి, ఆదినారాయణ,సుభాన్, విజయకుమార్, సుబ్బారాయుడు, సురేష్, లీలావతమ్మ,రమేష్, భారతి, భాను ప్రకాష్ రెడ్డి, హుస్సేన్ భాను, ముని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల దొంగ అరెస్టు

**తిరుపతి** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పరిధిలోని ఎల్ ఎస్ నగర్ లో 18వ తేదీ ఐదు షాపుల్లో దొంగతనం జరిగిన విషయం తెలిసిందే. ఐదు షాపుల్లో దొంగతనానికి పాల్పడిన సతీష్ అనే వ్యక్తిని ఎస్వి యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేసారు. అతని వద్ద నుండి సుమారు 90వేల రూపాయలు విలువగల ఒక మోటార్ సైకిల్, ల్యాప్ టాప్, కెమెరా, హార్డ్ డిస్క్,సెల్ ఫోన్ ట్యాబ్ లను స్వాధీనం చేసుకున్నారు. జల్సాలకు అలవాటు పడి ఈజీగా డబ్బు సంపాదించాలనే దురాశతో రాత్రి వేళ దుకాణాల శెట్టర్ లను పగలగొట్టి దొంగతనం చేసేవాడని డి.ఎస్.పి సురేందర్ రెడ్డి తెలిపారు. నిందితుడు గతంలో బంగారు పాళ్యంలో రెండు దొంగతనం కేసులో ముద్దాయిగా ఉన్నాడనీ తెలిపారు. ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వ్యాపారస్తులు వారి వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ముందస్తుగా పోలీసులకు సమాచారమే అందిస్తే రక్షణ కల్పిస్తామని డీఎస్పీ తెలిపారు.

# ఒక్క దెబ్బకు రెండు పిట్టలు.. నీరు, కరెంటు కష్టాలకు చెక్



**అనంతపురం :** గ్రామీణుల వెతలను అర్థం చేసుకున్న ఓ యువకుడు ఒక్క దెబ్బకు రెండు పిట్టలన్నట్టు.. నీరు, కరెంటు కష్టాలకు చెక్‌పెట్టాడు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురానికి చెందిన మధు వజ్రకరూర్ అనే యువకుడు తాగునీరు, కరెంటును ఉత్పత్తి చేసే గాలిమర (విండ్ టర్బైన్)ను ఆవిష్కరించారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఆయనకు కొత్త ఆవిష్కరణలపై చిన్నప్పటి నుంచి ఆసక్తి ఎక్కువ.పేదలు పడుతున్న తాగునీరు, కరెంటు కష్టాలను తీర్చాలని 16 ఏండ్లుగా కృషి చేస్తున్న ఆయన తాజాగా విజయవంతం అయ్యారు. 2020లో ఆయన అభివృద్ధి చేసిన గాలి మర 30 కిలో వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసి సుమారు 25 ఇండ్ల కరెంటు కష్టాలను తీరుస్తున్నది. అదే సమయంలో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తున్నది. రోజూ 80-100 లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు దీని ద్వారా అందుతున్నది.

# నిమ్స్‌లో ఈ నెల 24 నుంచి 30 వరకు చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు




**హైదరాబాద్** చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయనున్నారు. ఈ నెల 24 నుంచి 30 వరకు నిమ్స్ మిలీనియం బ్లాక్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆస్పత్రి డైరెక్టర్ బీరప్ప తెలిపారు. బ్రిటన్ డాక్టర్ రమణ దన్నపునేని ఆధ్వర్యంలో పది మంది వైద్య బృందంతో పాటు నిమ్స్ కార్డియో థోరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావు, వైద్య బృందం, నిలోఫర్ ఆస్పత్రి వైద్యులు సర్జరీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.నవజాత శిశువు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు గుండెలో రంధ్రం, గుండె సంబంధిత వ్యాధులకు చికిత్స అందిస్తారని వివరించారు. వివరాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోపు 040-23489025 ఫోన్ నెంబర్‌లో

# షర్మిల ఆశలు గల్లంతు

చేర్చటంలో వారి ప్రమేయం లేదని షర్మిల నిర్ధారణకు వచ్చారు. పార్టీలో సముచిత గుర్తింపు ఉంటుందని షర్మిలకు హామీ దక్కింది. అయితే, షర్మిల తాను తెలంగాణ రాజకీయాలకే పరిమితం అవుతానని స్పష్టం చేశారు. అక్కడే అసలు సమస్య మొదలైంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ సహా మరి కొందరు తెలంగాణలో షర్మిలకు ప్రాధాన్యతపైన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో, ఏపీలో అవకాశం కల్పిస్తామని ప్రతిపాదించారు. కానీ, షర్మిల అంగీకరించ లేదు.

### తర్వాత ఏంటి.?

వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేయటంపైన షర్మిలే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని. చర్చల్లో కీలక పాత్ర పోషించిన కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఇదే సమయంలో తాజాగా షర్మిల ఆశించిన పాలేరు సీటును మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఖరారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అదే విధంగా ఖమ్మం సీటును మాజీ మంత్రి తుమ్మలకు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. కొత్తగూడెం నుంచి సీపీఐతో పొత్తులో భాగంగా ఇవ్వనున్నారు. దీంతో, షర్మిలకు లోక్‌సభ సీటు ఇస్తున్నారనే చర్చ సాగినా దాని పైనా స్పష్టత లేదు. దీంతో, తెలంగాణ రాజకీయాల్లో షర్మిల భవిష్యత్ అడుగులు ఏంటి.? ఏం చేయబోతున్నారు.? కాంగ్రెస్ తోనే రాజకీయంగా ముందుకు వెళ్తారా.? నిర్ణయంలో మార్పు ఉంటుందా.? అనే ఆసక్తి కొనసాగుతోంది.

# ఏపీలో మద్యం స్కాంపై సీబీఐ విచారణ

కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పురందేశ్వరి మాట్లాడారు. ప.గో. జిల్లా నరసాపురంలో ప్రభుత్వ మద్యం దుకాణాన్ని గురువారం తాను తనిఖీ చేయగా, అక్రమాలు బయటపడ్డాయన్నారు. రూ.లక్ష వరకు ఆ సమయానికి విక్రయాలు జరిగితే అందులో డిజిటల్ చెల్లింపులు జరిపింది కేవలం రూ.700 మాత్రమేనని తమ పరిశీలనలో తేలిందని వివరించారు.

### మద్యం స్కాంపై వరుసగా ఆరోపణలు చేస్తున్న పురందేశ్వరి

ఆంధ్రప్రదేశ్ లో మద్యం అమ్మకాల్లో భారీ స్కాం ఉందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన ఆమె క్షేత్ర స్థాయికి వెళ్తున్నారు. నర్సాపురంలో ఓ మద్యం దుకాణానికి వెళ్లి ఆరా తీస్తే లక్ష రూపాయల మద్యం అమ్మకానికి ఏడు వందల రూపాయలకే బిల్లులు కనిపించాయి. దీంతో పాటు అది కల్తీ మద్యం అని దాని వల్ల చాలా మంది అనారోగ్యం పాలయ్యారని ఆస్పత్రికి కూడా వెళ్లి పరామర్శించారు.

### రూ. వేల కోట్లు దారి మళ్లుతున్నాయన్న ఏపీ బీజేపీ ఆరోపణలు

రాష్ట్రంలోని మద్యం కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని కొద్ది రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. లిక్కర్ బాండ్ల ద్వారా రాష్ట్రప్రభుత్వం రూ.10 వేల కోట్ల అప్పు తెచ్చింది. మద్యం తయారీ కంపెనీల నుంచి తాడేపల్లి ప్యాలెస్‌కు రూ.300-400 కోట్ల ముడుపులు అందుతున్నాయి. సీఎంగా బాధ్యతలు స్వీకరించాక 2024 నాటికి మద్యం విక్రయాలను ఐదు నక్షత్రాల హోటళ్లకే పరిమితం చేసి, ఆ తర్వాతే ఓట్ల కోసం మీ వద్దకు వస్తానని జగన్ చెప్పారని కానీ ఇప్పుడు మాట మార్చారన్నారు. మద్యం తయారీ కంపెనీల యజమానులను బెదిరించి, అధికారపార్టీ ముఖ్యనేతలు వాటిని చేజిక్కించుకున్నారని ఆరోపిస్తున్నారు.

### నిరుపేదల నిలువు దోపిడీ

లీటరు మద్యం రూ.15కు తయారవుతుంటే రూ.600 నుంచి రూ.800 మధ్య విక్రయిస్తున్నారు. రూ.25వేల కోట్లు ఎక్కడికి పోతున్నాయి? గతంలో రాష్ట్రప్రభుత్వానికి మద్యం ద్వారా ఏడాదికి రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తే వైకాపా పాలనలో ఇది రూ.32 వేల కోట్లకు పెరిగింది. రోజుకు 80 లక్షల మంది మద్యం తాగుతున్నారు. ఒక్కొక్కరు రూ.200 చొప్పున ఖర్చుపెడితే రూ.160 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. నెలకు రూ.4,800 కోట్లు. ఏడాదికి రూ.57,600 కోట్లు. బడ్జెట్లో రూ.32 వేల కోట్లే ఆదాయంగా చూపిస్తున్నారు. మిగిలిన రూ.25వేల కోట్లు ఏమైంది.? ఎక్కడికెళ్తోంది.? దీనిపై ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని పురందేశ్వరి డిమాండ్ చేస్తున్నారు. ఈ వివరాలన్నింటితో కేంద్రానికి ఫిర్యాదు చేసి సీబీఐ విచారణ కోరుతామంటున్నారు.

# సీఐడీ కస్టడీకి చంద్రబాబు

ముగిసింది. దీంతో పోలీసులు బాబును వర్చువల్‌గా ధర్మాసనం ముందు హాజరుపరిచారు. కాగా మరో రెండు రోజుల రిమాండును పొడగిస్తూ న్యాయమూర్తి తన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా దాదాపు 14 రోజుల తర్వాత చంద్రబాబు తొలిసారి జడ్జితో భావోద్వేగంతో మాట్లాడారు. 45 ఏళ్ల తన సుదీర్ఘ రాజకీయంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తప్పు ఉంటే విచారణ చేసి అరెస్టు చేయాల్సిందని పేర్కొన్నారు. తాను చేసిన అభివృద్ధి తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. అయితే అన్యాయంగా తన్ను అరెస్టు చేశారన్నారు. “ఇది నా బాధ, నా ఆవేదన, నా ఆక్రందన.” అంటూ న్యాయమూర్తి ముందు తన బాధను వెల్లగక్కారు.ఈ వయసులో తనకు ఇది పెద్ద శిక్ష అని చంద్రబాబు బాధపడ్డారు. తన మీద వచ్చినవి కేవలం ఆరోపణలు మాత్రమేని ఇంకా నిర్ధారణ కాలేదన్నారు. చట్టానికి అందరూ సమానమేనన్న చంద్రబాబు చట్టాన్ని తాను గౌరవిస్తానని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా జైలులో సౌకర్యాల విషయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అంటూ చంద్రబాబుని న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు అవసరమైతే దానికి అనుగుణంగా ఆదేశిస్తామని తెలిపారు. చంద్రబాబు బాధ విన్న జడ్జి “మీరు పోలీసు కస్టడీలో లేరు, జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు” అని తెలిపారు. దీన్ని శిక్షగా భావించొద్దని స్పష్టం చేశారు. వచ్చినవి ఆరోపణలు మాత్రమేనని నిరూపణ జరగలేదన్న విషయాన్ని ఉద్ఘాటించారు. చట్టం, నిబంధనల ప్రకారమే రిమాండ్ విధించినట్టు జడ్జి పేర్కొన్నారు. 24 వరకు జ్యుడిషియల్ కస్టడీలోనే ఉంటారని స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానమే అంటూ న్యాయమూర్తి చెప్పుకొచ్చారు.మరోవైపు చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. సీఐడీ తరపు లాయర్ల వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. ఏకవాక్యంతో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. దీంతో రెండు న్యాయస్థానాల్లో చంద్రబాబుకు చుక్కెదురైనట్టయింది.

# అసెంబ్లీ సమావేశాల్ని బహిష్కరించిన టీడీపీ

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమై రెండు రోజులు కావస్తున్న సభా కార్యకలాపాలు ఆశించిన రీతిలో ముందుకు సాగడం లేదు. చంద్రబాబు అరెస్టుపై వాయిదా తీర్మానం ఇచ్చి చర్చ కోరిన టీడీపీ అందుకు స్పీకర్ అనుమతించకపోవడంతో గురువారం ప్రారంభమైన నిరసనల పర్వం శుక్రవారం కూడా కొనసాగింది. దీంతో అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేల తీరుపై స్పీకర్ తో పాటు వైసీపీ సభ్యులు కూడా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కూడా టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్లు కొనసాగాయి. అధికారపక్షం తీరుకు నిరసనగా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించినట్లు టీడీపీ ఎమ్మెల్యేలు ప్రకటించారు. నేటి నుంచి శాసనసభ, మండలికి హాజరుకాబోమని ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెల్లడించారు. అసెంబ్లీ నుంచి సస్పెండైన అనంతరం తోటి ఎమ్మెల్యేలతో కలిపి మీడియా సమావేశం నిర్వహించిన అచ్చెన్నాయుడు వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు అరెస్టుపై చర్చ నుంచి పారిపోయిందన్నారు.స్పీకర్ అసెంబ్లీని వైసీపీ కార్యాలయం కంటే దారుణంగా మార్చారని అచ్చెన్నాయుడు ఆరోపించారు.

తమను యూజ్ లెస్ ఫెలోస్ అని తిట్టిన స్పీకర్ మాట వినాల్సిన అవసరం తమకు లేదన్నారు. స్పీకర్ స్థానంలో కూర్చున్న వ్యక్తి అందరినీ ఒకేలా చూడాలన్నారు. అసెంబ్లీలో ఏం జరుగుతుందో జనానికి తెలియకుండా స్పీకర్ అడ్డుకుంటున్నందునే తాము వీడియోలు తీశామన్నారు. సభలో జరుగుతున్న పరిణామాలకు నిరసనగానే బాయ్ కాట్ చేసి బయటకి వచ్చామన్నారు. ఈ సెషన్ ముగిసేవరకూ అసెంబ్లీకి, మండలికి వెళ్లరాదని నిర్ణయించామన్నారు.

మరోవైపు టీడీపీ అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయం ప్రకటన రాకముందే వైసీపీ సభ్యులతో అసెంబ్లీలో స్కిల్ డెవలప్మెంట్ స్కాం చర్చ కొనసాగుతోంది. సభలో చోటు చేసుకున్న పరిణామాలతో ఐదుగురు టీడీపీ సభ్యులు ఈ సెషన్ ముగిసేవరకూ సస్పెండైన నేపథ్యంలో మిగతా వారిపైనా ఏరోజుకారోజు సస్పెన్షన్ వేటు వేస్తుండటంతో విపక్షం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ం91-9030035546

# స్విగ్గి డెలివరీ బాయ్ అనుమానస్పద మృతి

**రంగారెడ్డి** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్విగ్గి డెలివరీ బాయ్ మృతి చెందాడు. చందానగర్ పరిధిలో వెర్టెక్స్ విల్లా నిర్మాణాల్లో అనుమానాస్పదంగా డెలివరీ బాయ్ మృతదేహాన్ని గుర్తించారు. చనిపోయిన వ్యక్తి లింగంపల్లి కి చెందిన అనిల్ గా గుర్తించిన చందానగర్ పోలీసులు.. మృతుడు అనిల్ కుమార్ (35) అనీల్ స్విగ్గి లో డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. అనీల్ శరీరంపై తీవ్ర గాయాలు ఉండడంతో పలు అనుమానాలకు దారి తీసాయి. చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసారు. .

# చేతులు కలిపిన ప్రత్యర్థులు

అంతకాదు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి విజయం కోసం పని చేస్తానంటూ రాజయ్య ప్రకటించడం ఇక్క మరో హైలైట్. ఎప్పుడూ ఢీ అంటే ఢీ అనే ప్రత్యర్థులు ఒక ఫ్రేమ్‌లోకి రావడమే తెలంగాణ రాజకీయాల్లోనే టాక్ ఆఫ్‌ది టాపిక్ అయింది.టికెట్లు ప్రకటించిన తర్వాత బీఆర్ఎస్‌లో అసంతృప్తి భగ్గుమంది. ఎప్పటి నుంచో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు కొందరు బహిరంగంగానే విమర్శలు చేయడం ప్రారంభించారు. మరికొందరు లోలోపలే రగిలిపోతూ పార్టీలోనే ఉంటూ ప్రత్యర్థుల విజయావకాశాలను దెబ్బతీసే ప్రక్రియలో మునిగిపోయారు. ఇంకొందరు పార్టీకి రాజీనామా చేసే వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారు. ఇలా అసంతృప్తి ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది బీఆర్ఆర్ అధినాయత్వం. అసంతృప్తి ఉన్న లీడర్లను పిలిచి ఒక్కో స్థాయిలో చర్చలు జరుపుతున్నారు. సీట్లు లభించని వాళ్లకు భవిష్యత్‌లో మంచి స్థానం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. నచ్చిన వారు ఉంటున్నారు నచ్చని వాళ్లు పార్టీ నుంచి వెళ్లిపోతున్నారు.రెబల్ బెడద ఉన్న నియోజకవర్గాల్లో స్టేషన్ ఘన్‌పూర్ ఒకటి. ఇక్కడ సీటు కోసం రాజయ్య, కడియం శ్రీహరి పోటీ పడ్డారు. అయితే బీఆర్ఎస్ అధిష్ఠానం మాత్రం కడియం శ్రీహరికి ఓకే చెప్పింది. ఆయనకే సీటు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. అంతే రాజయ్య ఒక్కసారిగా ఉగ్రదుయ్యారు. ఆయన తన ఆవేదన చెప్పుకున్నారే తప్ప ఎక్కడా పార్టీని కానీ, అధినాయకత్వంపై కానీ విమర్శలు చేయలేదు. కచ్చితంగా కేసీఆర్ తన ఆవేదన గుర్తిస్తారని పిలిచి మాట్లాడతారని అప్పుడు తన అభ్యంతరాలను చెబుతానంటూ రాజయ్య చెప్పేవాళ్లు. స్టేషన్ ఘన్‌పూర్ లాంటి ప్రాంతంలో అసంతృప్తి ఉంటే ప్రమాదమని గ్రహించిన అధినాయకత్వం వారితో చర్చించేందుకు నిర్ణయించింది. మంత్రి కేటీఆర్ స్టేషన్ ఘన్‌పూర్ లీడర్లు పిలిచి మాట్లాడారు.ప్రగతి భవన్‌లో కేటీఆర్‌తో జరిగిన చర్చల్లో ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హాజరయ్యారు. వీరితోపాటు మరో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాజయ్యకు సముచిత స్థానం కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. కేటీఆర్ భరోసాతో వెనక్కి తగ్గిన రాజయ్య వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయనకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విభేదాలు మరచిపోయి తనకు సపోర్ట్ చేయడానికి అంగీకరించిన రాజయ్యకు కడియం శ్రీహరి థాంక్స్ చెప్పారు. అంతా కలిసి ఫొటో దిగారు. ఉప్పూనిప్పులా ఉండే ఇద్దరు ప్రత్యర్థులు ఒకే ఫ్రేమ్‌లో చూసిన బీఆర్ఎస్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో రాజయ్య, కడియం ఒకటైన వేళ కచ్చితంగా ఆ సీటు గెలుచుకుంటామని ధీమాతో ఉన్నారు.

# చంద్రయాన్ రీయాక్టివేషన్ కోసం ఇస్రో కసరత్తులు

ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువంపై శుక్రవారం సూర్యోదయం కాగా ల్యాండర్, రోవర్ పనిచేస్తాయని అంతా భావించారు. అయితే ఈ క్రమంలోనే ఆ ప్రక్రియ వాయిదా నేటికి వాయిదా పడినట్లు ఇస్రో వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఆ విషయం చెప్పిన కొద్ది సేపటికి ఒక ట్వీట్ చేసింది. అయితే ఆ ట్వీట్‌లో కీలక ప్రకటన చేసింది. అయితే విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ల నుంచి ఇప్పటివరకు తమకు ఎలాంటి సిగ్నల్స్ కానీ సమాచారం గానీ లేకపోయినా వాటి నుంచి కమ్యూనికేషన్ పునరుద్ధరించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతూనే ఉంటాయని ఇస్రో తేల్చి చెప్పింది. అయితే చంద్రయాన్ 3 ప్రయోగంలో భాగంగా జాబిల్లి దక్షిణ ధ్రువంపైకి పంపించిన విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ల జీవిత కాలం 14 రోజులే కాగా అవి పూర్తయ్యాయి. ఆ తర్వాత చంద్రుడిపై 14 రోజుల చీకటి గురువారంతో పూర్తయింది. ఈ నేపథ్యంలోనే స్లీప్ మోడ్‌లో ఉన్న ల్యాండర్, రోవర్‌లపై సూర్యకాంతి పడి మళ్లీ అవి ఛార్జ్ అయి పనిచేస్తాయని ఇస్రో ఆశాభావం వ్యక్తం చేసింది. అయితే ల్యాండర్, రోవర్ మళ్లీ యాక్టివేట్ అయి పనిచేస్తే అది బోనస్ గానే లెక్కకు వస్తుందని ఇస్రో చెప్పింది. ఇప్పటివరకు ల్యాండర్, రోవర్ చంద్రుడి ఉపరితలంపై చాలా సమాచారాన్ని సేకరించి తమకు పంపించిందని స్పష్టం చేసింది. అయితే చంద్రుడిపై రాత్రివేళ ఉష్ణోగ్రతలు మైనస్ 120 డిగ్రీల సెల్సియస్ నుంచి మైనస్ 200 డిగ్రీల సెల్సియస్ వరకూ పడిపోవడంతో అలాంటి పరిస్థితులను తట్టుకుని అవి పనిచేస్తే అది అద్భుతమేనని వెల్లడించింది. అయితే ఇప్పటివరకు ల్యాండర్, రోవర్‌లతో కనెక్షన్ అందలేదని అంత మాత్రాన తమ ప్రయత్నాలు ఆపకుండా కృషి చేస్తూనే ఉంటామని ఇస్రో తెలిపింది.

# మహిళా బిల్లు తక్షణ అమలు

ఈ నేపథ్యంలో రాహుల్ దీనిపై స్పందించారు.మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం డిమాండ్ చేశారు. కుల గణన డిమాండ్ నుంచి దృష్టి మరల్చడం కోసమే ప్రభుత్వం దీని అమలును వాయిదా వేస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు మంచి విషయమే, అయితే జనాభా లెక్కలు, డీలిమిటేషన్ రూపంలో రెండు “ఫుట్ నోట్స్” దీనికి జత చేశారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఆమోదించిన ఒక రోజు తర్వాత రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ కోటాను వాయిదా వేయడానికి డీలిమిటేషన్, జనాభా లెక్కలు కుంటి సాకులు మాత్రమేనని కాంగ్రెస్ నేత రాహుల్ పేర్కొన్నారు. వాస్తవానికి ఈ బిల్లును అమలు చేయకుండా ఎన్నికల సమస్యను సృష్టించడానికి బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ ఈ బిల్లును టీజింగ్ భ్రమగా పేర్కొంది ఏకాభిప్రాయంతో 60 శాతానికి పైగా అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ వార్ రూములో స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ నాయకత్వంలో ఈ సమావేశం జరిగింది. స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి జిగ్నేష్ మేవాని, బాబా సిద్దిక్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ, భట్టి విక్రమార్క హాజరు అయ్యారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసిన రాష్ట్ర నాయకత్వం ఆ నివేదికను ఢిల్లీ సమావేశానికి తీసుకువచ్చింది. 119 నియోజవర్గాలకు దాదాపు 300 పేర్లను స్క్రీనింగ్ కమిటీకి తెలంగాణ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ సిఫారసు చేసింది. ఈ క్రమంలోనే అభ్యర్థులను ఖరారు చేశారు.

### అసంతృప్త స్వరాలు తగ్గించే యత్నం

తెలంగాణ కాంగ్రెస్ లో గతంలోలా పరిస్థితులు లేకుండా సీనియర్ నేతలందర్నీ లైన్లో పెడుతున్నారు. ఎన్నికలకు సంబంధించి కమిటీల్లో ప్రాధాన్యం దక్కడం లేదని ఫీలవుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీలకు తాజాగా స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు. ఇటీవల వారిద్దరూ అసంతృప్తిగా ఉంటున్నారు. వెంటనే పరిస్థితిని చక్కదిద్దేందుకు స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు. మరో వైపు బుస్సు యాత్రకు కాంగ్రెస్ హైకమాండ్ ప్లాన్ చేసింది. పార్టీ ముఖ్య నేతలతో ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి చేపట్టాలని ప్రాథమికంగా తీర్మానించిన నేతలు తేదీలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఈ బస్సు యాత్రలో సీనియర్లు అందరూ పాల్గొనే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా ఉందని స్థిరమైన పాలన అందిస్తామని ప్రజలకు నమ్మకం కలిగేలా ఈ యాత్ర ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ లో అసంతృప్త స్వరాలు తగ్గిపోయాయి. పెద్దగా పార్టీకి ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడటం లేదు.రేవంత్ రెడ్డి పూర్తిగా డామినేట్ చేస్తున్నారన్న విమర్శలు, అలకలు ఉన్నప్పటికీ ఆయనకు పూర్తిగా చార్జ్ ఇవ్వలేదని హైకమాండ్ ఆలోచనతోనే అన్నీ జరుగుతున్నాయన్న అభిప్రాయాన్ని కల్పిస్తున్నారు. ఇలాంటి సమయంలో పార్టీకి ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్న సంకేతాలు కూడా గట్టిగా పంపడంతో.. కాంగ్రెస్ లో పరిస్థితి లైన్ లోకి వచ్చిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అలాగే ఎల్బీ నగర్ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో దిగేందుకు మధుయాష్కి గౌడ్ దరఖాస్తు చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైంది. ఇక్కడి నుండి పోటీ చేసేందుకు పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డిలు సంవత్సరాలుగా తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టీపీసీసీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడుగూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తాను స్థానికుడినే అంటూ ఎల్బీ నగర్ నుండి పోటీ చేసేందుకు ముందుకు రావడంతో సెగ్మెంట్ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన మొదలైంది.

# కాంగ్రెస్‌కే గ్యారంటీ లేదు

**ఖమ్మం** రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం నాడు ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. మండలంలోని గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్స్ ను ప్రారంభించారు.మంత్రి మాట్లాడుతూ తండాలను పంచాయతీలుగా చేసింది బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అని మీ గ్రామాన్ని మీరే పాలించుకునే అవకాశం మీకు కల్పించిందని అన్నారు. ఒకప్పుడు మండలం కు ఒక కోటి రూపాయలు రావడం గగనం. కానీ నేడు మండలంలో ప్రతీ గ్రామానికి కోటి రూపాయలకు పైగా ఇప్పటికే ఇచ్చి అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వందన్నారు. మళ్లీ మన ప్రభుత్వం ను గెలిపించుకుంటే ఇలాంటి అభివృద్ధి కోసం మరిన్ని కోట్లు తీసుకువస్తానని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన ఏ ఒక్క పథకం కూడా ఆగలేదని, రైతు బందు, ఆసరా పెన్షన్, ఆగిందా అని మంత్రి ప్రశ్నించారు. కొవిడ్ సమయంలో ఎమ్మెల్యే ల జీతాలు ఆపారు కానీ పేదల పెన్షన్ ఆగకుండా ప్రతి నెల ప్రభుత్వ జీతం మాదిరిగా ఇచ్చిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వందే అన్నారు. మహిళ బిల్లు వచ్చింది.. మహిళల కోసం అవసరమైతే నా సీటు కూడా త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వం ఎప్పుడూ వెనుకడుగు వేయదన్నారు. వచ్చే సారి నుండి మహిళలకు ఖమ్మం స్థానం రిజర్వ్ అయితే, నా ఇంట్లో నుండి ఎవరు పోటీలో ఉండరని స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేసిన మహిళలు మాత్రమే పోటీలో ఉంటారన్నారు. కొందరు దండాలు పెట్టుకుంటు వస్తారు దండం పెట్టి కనిపించరు వాళ్ళకు దూరం గా ఉండాలని సూచించారు. ఎవడికి కావాలి మీ గ్యారెంటీ కార్డు.. ఇన్నాళ్లు ఏమైంది మీ గ్యారెంటీ. మీకే లేదు గ్యారెంటీ .. ఇంకా ప్రజలకు ఎం గ్యారెంటీ ఇస్తారు వీళ్ళు అని కాంగ్రెస్ పార్టీ ని విమర్శించారు.

# అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఇంచార్జీలు

ఎలా కదులుతున్నారు, ప్రజలందరినీ కలుస్తున్నారా, ఆయన ఖర్చులపై ఓ కన్నేసి ఉంచడం వంటి పలు బాధ్యతలు వీరిపై ఉంటాయని తెలిసింది. ఇంచార్జీలు తమ నివేదికలను సీనియర్ నేతలకు ఇవ్వనున్నారు, వారు తరువాత బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు వివరించనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో పార్టీ ఇంచార్జ్ వ్యవస్థను ఉపయోగించుకుంది. మునుగోడు ఉపఎన్నికలో ప్రతి గ్రామానికి ఇంచార్జీలను నియమించింది. జనాన్ని సమీకరించి వారిని ఓటు వేసేలా ఒప్పించడంలో ఇంచార్జీలు కీలక పాత్ర పోషించారు. అభ్యర్థులను తమ గుప్పిట్లో పెట్టుకోవడం, ప్రచారంలో ఎలాంటి అలసత్వం వహించకూడదనేది దీని వెనుక ఉన్న ఆలోచనగా చెప్పవచ్చు. నియోజకవర్గంలో అధికార వ్యతిరేకత ఉంటే ఇంచార్జీలు పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావచ్చనీ, వారు సమస్యలను పరిష్కరిస్తారని సీనియర్ నేత ఒకరు తెలిపారు. ఎన్నికల్లో మంత్రులకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. మంత్రులు తమ నియోజకవర్గంతో పాటు పార్టీ ఎక్కువగా దృష్టి సారించాల్సిన నియోజకవర్గాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది.తమకు కేటాయించిన నియోజకవర్గంలో ప్రచారానికి కొంత సమయం కేటాయించి ఓటర్లతో సమావేశాల్లో తలెత్తే సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. గతంలో మండలి ఎన్నికల్లో పార్టీ మంత్రులను ఇంచార్జీలుగా నియమించింది. ఈ నెలాఖరులోగా పార్టీ ఇంచార్జీలను నియమించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇంచార్జీలు నాయకత్వానికి సంబంధించిన అప్డేట్స్ అభ్యర్థులకు కూడా ఇస్తారు. కొంతమంది అభ్యర్థుల పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోతే వారికి పార్టీ బీ-ఫారం ఇవ్వకపోవచ్చని బీఆర్ఎస్ చీఫ్ సూచించడంతో ఇంచార్జీల పాత్ర ప్రాధాన్యం సంతరించుకుంది. అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలనీ, ప్రచారంలో పాల్గొనాలని, వారిని ఇంచార్జీలు నిశితంగా పరిశీలిస్తారని బీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఎన్డీఏలోకి చేరిన జేడీఎస్

అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమిలో చేరింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఎన్డీఏలో చేరుతున్నట్లు జేడీఎస్ నేత, కర్ణాటక మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి ప్రకటించారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా పాల్గొన్నారు. కేంద్రమంత్రి అమిత్ షా నివాసానికి వెళ్లి సమావేశమైన హెచ్‌డీ కుమారస్వామి ఆయనకు శాలువా కప్పారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా, అమిత్ షా, కుమారస్వామి కలిసి కొద్దిసేపు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పొత్తులు, లోక్‌సభ ఎన్నికల్లో ఇరు పార్టీల మధ్య కర్ణాటకలో సీట్ల పంపిణీ విషయంలో వీరు ముగ్గురు చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నందున ఇప్పటికైతే సీట్ల సర్దుబాటుపై ఎలాంటి నిర్ణయం తీసుకున్నారు అనేది ప్రశ్నార్థకంగానే ఉంది.ఎన్డీఏలో జేడీఎస్ చేరిందని ఈ భేటీ తర్వాత బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ట్విటర్ వేదికగా వెల్లడించారు. కేంద్రమంత్రి అమిత్ షా సమక్షంలో కర్ణాటక మాజీ సీఎం, జేడీఎస్ నాయకుడు హెచ్‌డీ కుమారస్వామి అధికార కూటమిలో చేరారని వెల్లడించారు. ఎన్డీఏలో చేరాలని జేడీఎస్ నిర్ణయించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని కుమారస్వామిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ చేరికతో న్యూ ఇండియా.. స్ట్రాంగ్ ఇండియా అనే ప్రధాని నరేంద్ర మోదీ విజన్ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అమిత్ షాతో భేటీ తర్వాత మాట్లాడిన హెచ్‌డీ కుమారస్వామి ఎన్డీఏతో పొత్తు కుదిరినట్లు ప్రకటించారు. అయితే ప్రస్తుతానికి ఎన్డీఏలో చేరడం గురించి మాట్లాడామని సీట్ల పంపకంపై తర్వాత చర్చిస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక సీట్లు సాధించి అధికార పీఠాన్ని దక్కించుకుంది. ఈ నేపథ్యంలోనే లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ, జేడీఎస్ కలవడం ఆ రాష్ట్రంలో మరింత రాజకీయ వేడిని కలిగించింది. ప్రస్తుతం కర్ణాటక అసెంబ్లీలో బీజేపీకి 66 సీట్లు, జేడీఎస్‌కు 19 సీట్లు ఉన్నాయి. అయితే కర్ణాటకలో మొత్తం 28 లోక్‌సభ స్థానాలు ఉండగా 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 25 సీట్లు గెలుచుకోగా కాంగ్రెస్, జేడీఎస్, స్వతంత్రులు ఒక్కో స్థానంలో గెలుపొందాయి

# వచ్చే నెలలో బీజేపీ ప్రచార హోరు

బీజేపీ కేడర్ తో పాటు ప్రజల్లో సానుకూలత పెంచేలా బీజేపీ పకడ్బందీ కార్యాచరణను రూపొందిస్తోంది. ప్రచారంలో ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానంగా ప్రస్తావించనుంది. పార్టీలో జోష్ నింపేలా బస్సు చేయాలని రాష్ట్ర నాయకత్వం భావించింది. ఈ నెల 26 నుంచి అక్టోబరు వరకు యాత్ర సాగేలా రూట్ మ్యాప్ ఖరారు చేసుకుంది. అయితే చివరి నిమిషంలో బీజేపీ నాయకత్వం బస్సుయాత్రను రద్దు చేసుకుంది. యాత్రలకు బదులు అగ్రనేతల బహిరంగ సభలతో, ప్రజలను తమవైపు తిప్పుకోవాలని జాతీయ నాయకత్వం భావిస్తోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, 17 లోక్‌సభ నియోజకవర్గాలు కవరయ్యేలా బహిరంగసభలకు సిద్ధమవుతోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, జేపీ నడ్డాలతో సభల నిర్వహణకు కసరత్తు చేస్తున్నారు. వచ్చే 2, 3 వారాల్లోనే వరుస సభల నిర్వహించేలా షెడ్యూల్ ను ఖరారు చేస్తున్నారు. అక్టోబరు మొదటి వారంలోనే ప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల పరిధిలో కనీసం రెండుచోట్ల రోడ్డు షోలు, బహిరంగ సభలు నిర్వహించనున్నారు. మిగతా ఉమ్మడి జిల్లాలను కవర్ చేసేలా అమిత్ షా, నడ్డాల సభలు కూడా ప్లాన్ చేశారు.అక్టోబరు నుంచి బీజేపీ జాతీయ నాయకులు వరుసగా రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రధాని మోడీతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, బీజేపీ జాతీయ నేతలు తెలంగాణలో పర్యటించనున్నారు. నాయకులతో పాటు కేడర్ కు ఎన్నికలకు సిద్ధం చేయనున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలు, అవినీతి అక్రమాలు, కుటుంబ రాజకీయాలను ప్రధాన అస్త్రాలు వాడనున్నట్లు తెలుస్తోంది. అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్ర తిపక్ష కాంగ్రెస్ తేరుకునే లోగానే అగ్రనేతల విస్తృత పర్యటనలు పూర్తిచేసేలా షెడ్యూల్‌కు రూపకల్పన చేస్తున్నారు. ప్రచారం ద్వారా ప్రతిపక్షాలకు ఊపిరి సలపకుండా చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలిసింది. అన్ని పార్టీల కంటే రాష్ట్రమంతా ఒక రౌండ్ సభలు నిర్వహించి, ప్రజల్లో సానుకూల పవనాలను రాబట్టాలని చూస్తోంది. అక్టోబరులో అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు...తెలంగాణలో పలుమార్లు పర్యటించారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణకు అనుకూల పరిస్థితులపై సమీక్షించారు. డిసెంబరులో ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ముగియనుంది. దీంతో నవంబరు ఎన్నికలు నిర్వహించి...డిసెంబరులో కొత్త ప్రభుత్వం కొలువుదీరేలా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలకు రెడీ అవుతోంది

# పూర్తయిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ మీటింగ్

ఏకాభిప్రాయంతో 60 శాతానికి పైగా అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ వార్ రూములో స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ నాయకత్వంలో ఈ సమావేశం జరిగింది. స్క్రీనింగ్ కమిటీ సమావేశానికి జిగ్నేష్ మేవాని, బాబా సిద్దిక్, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ, భట్టి విక్రమార్క హాజరు అయ్యారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసిన రాష్ట్ర నాయకత్వం ఆ నివేదికను ఢిల్లీ సమావేశానికి తీసుకువచ్చింది. 119 నియోజవర్గాలకు దాదాపు 300 పేర్లను స్క్రీనింగ్ కమిటీకి తెలంగాణ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ సిఫారసు చేసింది. ఈ క్రమంలోనే అభ్యర్థులను ఖరారు చేశారు.

### అసంతృప్త స్వరాలు తగ్గించే యత్నం

తెలంగాణ కాంగ్రెస్ లో గతంలోలా పరిస్థితులు లేకుండా సీనియర్ నేతలందర్నీ లైన్లో పెడుతున్నారు. ఎన్నికలకు సంబంధించి కమిటీల్లో ప్రాధాన్యం దక్కడం లేదని ఫీలవుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీలకు తాజాగా స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు. ఇటీవల వారిద్దరూ అసంతృప్తిగా ఉంటున్నారు. వెంటనే పరిస్థితిని చక్కదిద్దేందుకు స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు. మరో వైపు బుస్సు యాత్రకు కాంగ్రెస్ హైకమాండ్ ప్లాన్ చేసింది. పార్టీ ముఖ్య నేతలతో ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి చేపట్టాలని ప్రాథమికంగా తీర్మానించిన నేతలు తేదీలను త్వరలో ఖరారు చేయనున్నారు. ఈ బస్సు యాత్రలో సీనియర్లు అందరూ పాల్గొనే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా ఉందని స్థిరమైన పాలన అందిస్తామని ప్రజలకు నమ్మకం కలిగేలా ఈ యాత్ర ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ లో అసంతృప్త స్వరాలు తగ్గిపోయాయి. పెద్దగా పార్టీకి ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడటం లేదు.రేవంత్ రెడ్డి పూర్తిగా డామినేట్ చేస్తున్నారన్న విమర్శలు, అలకలు ఉన్నప్పటికీ ఆయనకు పూర్తిగా చార్జ్ ఇవ్వలేదని హైకమాండ్ ఆలోచనతోనే అన్నీ జరుగుతున్నాయన్న అభిప్రాయాన్ని కల్పిస్తున్నారు. ఇలాంటి సమయంలో పార్టీకి ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్న సంకేతాలు కూడా గట్టిగా పంపడంతో.. కాంగ్రెస్ లో పరిస్థితి లైన్ లోకి వచ్చిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అలాగే ఎల్బీ నగర్ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో దిగేందుకు మధుయాష్కి గౌడ్ దరఖాస్తు చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో ముసలం మొదలైంది. ఇక్కడి నుండి పోటీ చేసేందుకు పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డిలు సంవత్సరాలుగా తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టీపీసీసీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడుగూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ వస్తున్నారు. ఇలాంటి తరుణంలో మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ తాను స్థానికుడినే అంటూ ఎల్బీ నగర్ నుండి పోటీ చేసేందుకు ముందుకు రావడంతో సెగ్మెంట్ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన మొదలైంది.

# ఆస్కార్ రేసులో బలగం, దసరా సినిమాలు




అనితర సాధ్యం అనుకున్న ఆస్కార్‌ను ఆర్‌ఆర్‌ఆర్ గెలిచి తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ సినిమాలోని నాటు నాటు పాటకు గానూ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డు వరించింది. ఈ సినిమా ఇచ్చిన ఊపుతో పలువురు దర్శక నిర్మాతలు తమ సినిమాలను ఆస్కార్ రేంజ్‌లో ప్లాన్ చేస్తున్నారు. ఇక వచ్చే ఏడాది జరిగే ఆస్కార్ కోసం ఇప్పటి నుంచే సినిమాల ఎంపిక కోసం కసరత్తులు చేస్తున్నారు. ఇక ఇప్పటివరకు 22 సినిమాలు అధికారిక ఎంట్రీకి వచ్చినట్లు ఇన్‌సైడ్ టాక్. ఆ 22 సినిమాల్లో రెండు తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. అవే బలగం, దసరా సినిమాలు. ఇక వీటితో పాటుగా ది కేరళ స్టోరీ, గదర్-2, రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ, జ్విగాటో, దీ స్టోరీ టెల్లర్ వంటి పలు సినిమాలు ఎంట్రీకి వెళ్లాయి. ప్రముఖ ఫిల్మ్ మేకర్ గిరీష్ కాసరవల్లి నేతృత్వంలో 17 మంది సభ్యులతో కూడిన ఆస్కార్ కమిటీ చెన్నై వేదికగా ఆస్కార్ ఎంట్రీ కోసం దరఖాస్తు చేసుకున్న సినిమాలను వీక్షిస్తోంది. బలగం, జ్విగాటో, విడుదలై-1 సినిమాల్లో ఒకటి ఆస్కార్ ఎంట్రీ సాధించే చాన్స్‌లు అధికంగా ఉన్నాయని సమాచారం. మరి ఈ సారి ఆస్కార్స్‌కు భారత్ నుంచి ఏ సినిమాను పంపుతారో చూడాలి. ఇక ఈ మధ్యనే జవాన్ దర్శకుడు అట్లీ.. ఓ సందర్భంలో ఆస్కార్‌కు జవాన్ సినిమా కూడా నామినేషన్‌కు పంపే ఆలోచనలో ఉన్నామని చెప్పి ట్రోలర్ రాయుళ్లకు టార్గెట్ అయ్యాడు. కమర్షియల్ సినిమాను అకాడమీ అవార్డులకు పంపి ఏం సందేశం ఇవ్వాలను కుంటున్నారని నెటిజెన్లు గట్టిగానే ట్రోల్స్ చేశారు. ఇక రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ సినిమా కూడా ఏ విధంగా ఆలోచించి ఆస్కార్ ఎంట్రీకు రెడీ చేశారని పలువురు నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

# నరకాసుర నుంచి సాంగ్ విడుదల




'పలాస 1978' సినిమాతో హీరోగా సూపర్ పాపులారిటీ తెచ్చుకున్నాడు యువ నటుడు రక్షిత్ అట్లూరి. ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'నరకాసుర' సెబాస్టియన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి నిన్ను వదిలి సాంగ్‌ను లాంఛ్ చేశారు. ఈ పాట అందమైన ప్రకృతి మధ్యలో మెలోడియస్‌గా సాగుతూ.. మ్యూజిక్ లవర్స్‌కు సరికొత్త అనుభూతి అందిస్తోంది. శ్రీరామ్ తపస్వి రాసిన ఈ పాటను విజయ్ ప్రకాశ్, చిన్మయి శ్రీపాద పాడారు. ఈ చిత్రానికి ఔజీలౌజీ ఖీజీతీజీ ంతిబ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన రక్షిత్ అట్లూరి లుక్ నెట్టింట్లో ట్రెండింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిల్మ్ మేకర్ బ్యానర్లపై అజ్జా శ్రీనివాస్, కరుమూరు రఘు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.రక్షిత్ మరోవైపు ఆపరేషన్ రావణ్ (క్షు।సజీబితినీని ఖీంరుంఔ) చిత్రంలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీ నుంచి లాంచ్ చేసిన లుక్, గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఇంటెన్సివ్‌గా, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సాగే స్టోరీతో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. మీ ఆలోచనలే మీ శత్రువులు.. అనే ట్యాగ్‌లైన్‌తో హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రంలో మలయాళ భామ సంగీర్తన విపిన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# నయనతార తాజా చిత్రం ఇరైవన్

## - ఎ సర్టిఫికెట్ ఇచ్చిన సెన్సార్ బోర్డు

కోలీవుడ్ అగ్ర హీరోయిన్ లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో బిజీబిజీగా గడుపుతోంది. ఇటీవలే షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చి భారీ సక్సెస్ అందుతుంది. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వం వహించిన 'జవాన్' బాక్స్ ఆఫీస్ వద్ద వెయ్యికోట్ల దిశగా పరుగులు పెడుతోంది. ఈ క్రమంలోనే జవాన్ సక్సెస్ తో నయనతార సినిమాలకు ఇప్పుడు మరింత డిమాండ్ పెరిగింది. ఇటీవల 'జవాన్' తో ప్రేక్షకులను అలరించిన నయనతార ఇప్పుడు త్వరలోనే 'ఇరైవన్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇందులో తమిళ స్టార్ హీరో జయం రవికి జోడిగా నయనతార నటిస్తోంది. రీసెంట్ గా విడుదలైన ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ కూడా వచ్చింది. సెప్టెంబర్ 28న విడుదల కాబోతున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేస్తుంది. ఎవరూ ఊహించని విధంగా ఈ సినిమాకి సెన్సార్ టీం ఎ సర్టిఫికెట్ ఇవ్వడం ఇప్పుడు షాకింగ్ గా మారింది. అంతేకాదు సినిమాలో ఎటువంటి కట్స్ లేకుండా జీరో కట్స్ తో సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేసినట్లు సమాచారం. సాధారణంగా నయనతార సినిమాలకు ప్రతిసారి క్లీన్ యూ సర్టిఫికెట్ ఎక్కువగా వస్తూ ఉంటుంది. సినిమాలో హింస ఎక్కువగా ఉండటమేనట. ఫ్యాషన్ స్టూడియోస్ బ్యానర్ పై దర్శకుడు అహ్మద్ ఈ చిత్రాన్ని సైకాలజీకల్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందించాడు. సినిమాలో క్రైమ్ సీన్స్ ని చాలా భయంకరంగా, హింసాత్మకంగా చూపించడంతో ఈ మూవీకి ఎ సర్టిఫికెట్ వచ్చినట్లు తెలుస్తోంది. 'రాక్షసుడు' మూవీ తరహాలో సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ గా ఈ సినిమా సాగనుందట. ముందుగా తమిళంలో విడుదల చేసిన తర్వాత సినిమాకి పాజిటివ్ టాక్ వస్తే ఆ తర్వాత కొన్ని వారాలకు తెలుగులో విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# శోభన్ బాబుగారికి నేనంటే చాలా ఇష్టం: నటి జయలలిత



వై.విజయ తరువాత ఆ స్థాయి గ్లామరస్ పాత్రలలో మెరిసిన నటిగా జయలలిత కనిపిస్తుంది. ఒకానొక దశలో జయలలిత లేని సినిమా ఉండేది కాదు. అలాంటి జయలలిత తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'ఇంద్రుడు చంద్రుడు' సినిమాతో నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమాలో నన్ను సిఫార్స్ చేసింది కమల్ గారే. అంతకుముందు ఆయనతో ఒక మలయాళ సినిమా చేశాను" అని అన్నారు. "శోభన్ బాబు గారితో 'దొరబాబు' అనే ఒక సినిమా చేశాను. అరకులో షూటింగు .. మాకు రైల్వే క్వార్టర్స్ లో బస ఏర్పాటు చేశారు. శోభన్ బాబు గారికి మాత్రం సెపరేటుగా గెస్టు హౌస్ ను కేటాయించారు. 'వాళ్లంతా ఉంటే సరదాగా ఉంటుంది .. నన్ను ఒక్కడిని తెచ్చి ఇక్కడ పడేశారేంటి .. వాళ్లనైనా ఇక్కడికి రమ్మనండి .. నన్నైనా అక్కడికి తీసుకుని వెళ్లండి' అంటూ ఆయన అలిగేవారు" అని చెప్పారు. "నేనంటే శోభన్ బాబుగారికి చాలా ఇష్టం .. నా పేరు కూడా జయలలిత కదా. 'ఆ అమ్మాయి నా లవర్ .. తనని ఎవరైనా ఏమైనా అన్నారంటే మర్యాదగా ఉండదు' అంటూ సరదాగా అనేవారు. ఆయన చేయకపోయినా .. ' ఎక్కడున్నావ్ జయా' అంటూ నాకు మెసేజ్ లు పెట్టేవారు. 'మీ ఇంటిముందే ఉన్నాను' అని నేను మెసేజ్ చేస్తే నమ్మేసి, బయటికి వాచ్ మెన్ ను పంపించేవారు. ఆయన మరణం నన్ను బాగా కదిలించి వేసింది .. అలాగే శరత్ బాబుగారి మరణం కూడా" అని అన్నారు.

# నా పెళ్లిపై ఇంత నీచంగా రాస్తారా: సాయిపల్లవి



సినిమా ఇండస్ట్రీ అన్నాక హీరో హీరోయిన్ల పై గాసిప్స్ రావడం సర్వసాధారణం. ముఖ్యంగా హీరోయిన్లు ఎవరితోనైనా కొద్దిగా క్లోజ్ గా మూవ్ అయితే గాసిప్ రాయుళ్లు వాళ్లకి ఎఫైర్లు అంటగడతూ ఉంటారు. ఇక సోషల్ మీడియా వచ్చాక ఈ గాసిప్స్ కి హద్దు పద్దు లేకుండా పోయింది. సెలబ్రెటీల ఫోటోలను తీసుకొని దాన్ని ఎడిట్ చేసి ఇష్టం వచ్చిన కామెంట్స్ పెట్టి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. తాజాగా ఇదే పరిస్థితిని ఎదుర్కొంది నాచురల్ బ్యూటీ సాయి పల్లవి. గత మూడు రోజుల నుంచి సాయి పల్లవి సీక్రెట్ గా పెళ్లి చేసుకుందన్న వార్తలు నెట్టింట తెగ వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఓ డైరెక్టర్ ని సాయి పల్లవి సీక్రెట్ గా పెళ్లి చేసుకుందని, అందుకు సంబంధించిన ఫోటో ఇదే అని, వారిద్దరూ దండలతో ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో కొందరు షేర్ చేసి వైరల్ చేశారు. దీంతో చాలామంది నిజంగానే సాయి పల్లవి పెళ్ళి అయిపోయిందని నమ్మేశారు. అసలు ఆ ఫోటోలో ఉన్న దర్శకుడు ఎవరరో కూడా పట్టించుకోలేదు? అసలు విషయం ఏంటంటే, ఆ ఫోటో ఓ సినిమా పూజా కార్యక్రమంలో భాగంగా తీసింది. ఆ ఫోటోలో ఉన్న దర్శకుడు తెరకెక్కిస్తున్న సినిమాలో సాయి పల్లవి నటిస్తోంది. తమిళ ఇండస్ట్రీలో ఓ సినిమాకి పూజా కార్యక్రమం చేస్తున్నారంటే చిత్ర యూనిట్ మొత్తానికి దండలు వేసి.. పండితులు వారిని ఆశీర్వదిస్తారు.అలా చిత్ర బృందం మొత్తం నిలబడి ఉన్న ఫోటోలో కేవలం డైరెక్టర్, సాయి పల్లవి ఫోటోలు కట్ చేసి పెళ్లి ఫోటోగా చిత్రీకరించారు. దాంతో ఆ ఫోటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఇక ఎట్టకేలకు ఈ న్యూస్ పై సాయి పల్లవి రియాక్ట్ అయింది. ఈ మేరకు తన ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'నిజం చెప్పాలంటే నేను రూమర్స్ ని పెద్దగా పట్టించుకోను. కానీ కుటుంబ సభ్యులు, స్నేహితుల జోలికొస్తే నేను మాట్లాడాలి. నా సినిమా పూజా కార్యక్రమం నుంచి ఒక ఫోటోను ఉద్దేశపూర్వకంగా ఎడిట్ చేసి పెయిడ్ బోట్స్‌తో ప్రచారం చేయడం పూర్తిగా నీచమైంది' అంటూ తన ట్విట్టర్లో సాయి పల్లవి పేర్కొంది. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది.

# తనను 'ఆంటీ' అన్న నెటిజన్ కు ప్రియమణి ఘాటు రిప్లై



సినీ తారలపై నెటిజన్ల ట్రోలింగ్స్ సాధారణమే. వాటికి సెటెబ్రిటీలు కౌంటర్ ఇవ్వడం కూడా సర్వసాధారణమే. ఈసారి ప్రియమణి వంతు వచ్చింది. ప్రియమణిని ఉద్దేశించి కొందరు బ్లాక్ ఆంటీ అని కామెంట్ చేస్తున్నారు. ఈ కామెంట్లను ఆమె ఇంత కాలం పట్టించుకోలేదు. ఇప్పుడు మాత్రం ఘాటుగా రియాక్ట్ అయింది. ప్రియమణిని ఓ నెటిజన్ ఆంటీ అని సంబోధించాడు. దీనిపై ప్రియమణి స్పందిస్తూ... ఇలాంటి కామెంట్లను తాను లైట్ గా తీసుకుంటానని చెపుతూనే సదరు నెటిజన్ పై మండిపడింది. తనను ఆంటీ అని పిలవడాన్ని తాను పట్టించుకోనని చెప్పింది. వయసు పెరిగితే సిగ్గు పడాల్సిన అవసరం లేదని తెలిపింది. వయసు పెరగడం అనేది సహజసిద్ధంగా జరిగే ప్రక్రియ అని చెప్పింది. ప్రస్తుతం తన వయసు 38 ఏళ్లని... అయినా ఇప్పటికీ హాట్ గానే ఉన్నానని తెలిపింది. ఇక నువ్వు నోరు మూసుకో అని ఘాటుగా సమాధానమిచ్చింది.

ప్రజాప్రశ్న EFFECT

# కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌కి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ

- కల్తీ ఆహారం కలకలం అనే కథనంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్
- తీరు మార్చుకోకుంటే సంబంధిత ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ని శాశ్వతంగా మూసివేస్తామని నోటీసులు జారీ


OFFICE OF THE MUNICIPAL COUNCIL, MEDCHAL
MEDCHAL-MALKAJGIRI DISTRICT


కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో
కల్తీ ఆహారం కలకలం

**మేడ్చల్ టౌన్(ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై ఇ నెల 21వా తేదీన ప్రజా ప్రశ్న తెలుగు దినపత్రిక లో వెలువడిన "కల్తీ ఆహరం కలకలం" అనే కథనపై మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ స్పందించి సదరు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యాజమాన్యం కి ఎఫ్1/67/2023 అనే నంబర్ తో ఉన్న నోటీస్ సంబంధిత కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులకు గురువారం రోజు మున్సిపల్ కమిషనర్ సిక్ లివ్ లో ఉండడంతో కిందిస్థాయి సిబ్బంది సదరు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ని సందర్శించి నోటీస్ అందజేశారు. ఇప్పటికైన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకుల తీరు మార్చుకోని వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్ర వాతావరణంలో అందజేయాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మున్సిపల్ నిబంధనలు ఉల్లంగించినట్టయితే తగిన చర్యలు తీసుకోవడంతో పాటుగా తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం గా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ని శాశ్వతంగా మూసివేస్తామని హెచ్చరించారు. ఇదేవిధంగా మేడ్చల్ జిల్లా పరిధిలో అనేక ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వహణపై స్థానికంగా ఉన్న అధికారులు సైతం తనిఖీలు నిర్వహిస్తున్నారు. పరిశుభ్ర వాతావరణంలో నాణ్యమైన పదార్థాలతో హోటల్, టిఫిన్ సెంటర్లు, మెస్ లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీ తయారు కేంద్రాలు నిర్వహించాలని లేకుంటే సీజ్ చేస్తామని తెలిపారు.

# ప్రేమ పేరుతో మోసం చేసిన కానిస్టేబులు

- వార్త రాసిన విలేకరులకు బెదిరింపులు



**వాజేడు (ప్రశ్న న్యూస్ )** ములుగు జిల్లా వాజేడు మండలం అయ్యవారిపేట గ్రామానికి చెందిన కావిరి స్వప్న తన భర్త సంజయ్ భర్త కుటుంబ సభ్యులు మానసికంగా శారీరకంగా కాపురానికి తీసుకెళ్లకుండా వేధిస్తున్నారని తన భర్త స్పెషల్ పార్టీ ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారని ప్రేమ పేరుతో నన్ను లొంగదీసుకుని పెద్దలు వారించడంతో పెళ్లి చేసుకొని పాప పుట్టిన తర్వాత కులం పేరుతో దూషిస్తూ మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తున్నారని21/9/2023 శుక్రవారం మీడియాను సంప్రదించగా కొన్ని పేపర్లో వార్త వచ్చిన సంగతి పాఠకులకు విధితమే వార్తపై స్పందించిన సంజయ్, కావిరి వెంకటేశు విలేకరులకు ఫోన్ చేసి వార్త రాయడానికి నీకేం అవసరం ఏదైనా ఉంటే మేము మేము చూసుకుంటాము నిన్ను రాయమన్నది ఎవడు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఒక రిపోర్టర్ పరిస్థితి ఇలా ఉంటే మోసపోయిన అమ్మాయి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోగలం భర్త సంజయ్ తన కుటుంబ సభ్యుల వలన ఎంతటి అవమానాలు ఎంతటి వేధింపులు భరించిందో అర్థం చేసుకొని తనకు సత్వరమే న్యాయం జరిగేలా రిపోర్టర్ పై బెదిరింపులకు పాల్పడిన వెంకటేష్ పై పోలీసు ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బీఆర్ఎస్‌కు మైనంపల్లి రాజీనామా

- త్వరలో భవిష్యత్ ప్రణాళిక
- కెసిఆర్ కుటుంబాన్ని ఎదిరించిన ఏకైక ఎమ్మెల్యే
- పంతం కోసం మైనంపల్లి ప్రయత్నం
- కొడుకు భవిష్యత్తు కోసం మైనంపల్లి ప్రణాళిక పై ఉత్కంఠ



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ కుటుంబాన్ని మంత్రి హరీష్ రావును ఎదిరించిన ఏకైక ఎమ్మెల్యే మైనంపల్లి వాక్యాలపై రాష్ట్రవ్యాప్తంగా భారీ చర్చ జరిగింది.బీఆర్ఎస్ లో రెబల్‌గా మారిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటారా. పార్టీని వీడతారా.? అని కొంత కాలంగా ఊగిసలాటలు నడిచిన సంగతి తెలిసిందే. కనీసం ఆయన అనుచరుల్లో కూడా క్లారిటీ లేకుండా ఉంది. తాజాగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

### రెండు టికెట్లు ఆశించిన మైనంపల్లి..

బీఆర్ఎస్ పార్టీలో తనకు రెండు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని మైనంపల్లి హనుమంతరావు కోరిన సంగతి తెలిసిందే. తన సిట్టింగ్ స్థానం మల్కాజ్ గిరి సహా, తన కుమారుడు మైనంపల్లి రోహిత్ కోసం మెదక్ స్థానం ఇవ్వాలని కోరారు. అందుకు అధిష్ఠానం ఒప్పుకోలేదు. కొద్ది వారాల క్రితం విడుదల చేసిన తొలి విడత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో కేవలం మైనంపల్లి హనుమంతరావుకు మాత్రమే టికెట్ ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. నిజానికి అంతకుముందే మైనంపల్లి రెబల్ గా మారినప్పటికీ, అభ్యర్థుల ప్రకటనలో ఆయన పేరును తొలగించలేదు. తర్వాత తనకు పార్టీ కన్నా తన కుమారుడి రాజకీయ భవిష్యత్తే ముఖ్యమని మైనంపల్లి చాలా సందర్భాల్లో చెప్పారు. తాను కేసీఆర్, కేటీఆర్ చివరికి ఆ దేవుణ్ని కూడా లెక్క చేయబోనని అన్నట్లుగా ఆడియో టేప్‌లు కూడా వైరల్ అయ్యాయి. తనకు రెండు టికెట్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ ను మాత్రం ఆయన వదల్లేదు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలో ఎదురుతిరిగి అసలు ఆయన పార్టీలో ఉంటారా.? లేక కాంగ్రెస్ లో చేరతారా అనే సందేహాలు వ్యక్తం అయ్యాయి. మరోవైపు, మైనంపల్లి పైన బీఆర్ఎస్ అధిష్ఠానం కూడా ఎలాంటి క్రమ శిక్షణ చర్యలు తీసుకోలేదు.

### ఏ చర్యలు తీసుకోని కెసిఆర్, కేటీఆర్..

మైనంపల్లి అడుగులు ఎటు వైపు వేస్తారో అని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూశారు. తన భవిష్యత్ కార్యాచరణను ఆయన ఇప్పటిదాకా ప్రకటించలేదు. ఇప్పటికే రెండు సార్లు తన నిర్ణయాన్ని వాయిదా వేసిన మైనంపల్లి మంత్రి కేటీఆర్‌తో భేటీకి అవకాశం ఉన్నప్పటికీ ప్రయత్నించడం లేదు. సీఎం కేసీఆర్‌ను కలిసి స్పష్టమైన హామీ తీసుకున్న తర్వాతే నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నట్టు ఆ మధ్య వార్తలు వచ్చాయి. కెసిఆర్ కుటుంబానికి ఎదురుతిరిగిన మైనంపల్లిని ప్రోత్సహిస్తే ఇతరులు కూడా అదే పని చేసే అవకాశం ఉంటుందని అలాంటి వాటికి అవకాశం ఇవ్వకూడదని నేతలు హైకమాండ్‌కు సూచించిన కెసిఆర్, కేటీఆర్ క్రమశిక్షణ కింద ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

# చంద్రబాబును విడుదల చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా హోరెత్తిన దీక్షలు

- సెప్టెంబరు 9న చంద్రబాబు అరెస్ట్
- రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు చేపట్టిన టీడీపీ శ్రేణులు
- 10వ రోజు కూడా కొనసాగిన నిరసనలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణుల ఆందోళనలు వరుసగా 10వ రోజు కూడా చేపట్టారు. చంద్రబాబు అరెస్ట్ అక్రమం అని, ఆయనను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్షలు శుక్రవారం కూడా కొనసాగించారు. చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ బొబ్బిలి నుంచి సింహాచలం వరకు బొబ్బిలి టీడీపీ ఇన్చార్జి బేబినాయన పాదయాత్రకు పిలుపునివ్వగా పోలీసులు అడ్డుకున్నారు. విజయనగరం పార్లమెంట్ అధ్యక్షుడు కిమిడి నాగార్జునను అరెస్ట్ చేసి తెర్లం పోలీస్ స్టేషన్ కు తరలించారు. విజయనగరం బొబ్బిలి కోట నుండి సింహాచలం వరకు మహిళలు తలపెట్టిన పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు వారు గులాబీ పూలు ఇచ్చి తమ నిరసన తెలిపారు. ఏలూరు నగరంలో టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి ప్రజా చైతన్య యాత్ర చేపట్టారు. ఏలూరు బిర్లా భవన్ సెంటర్, మార్కెట్ ఏరియా తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అన్ని వర్గాల వారిని కలుసుకొని వైసీపీ అరాచక విధానాలను ప్రజలకు వివరించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 10వ రోజు బంధ విమోచన యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. సైకో క్రిమినల్ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లోడగల కృష్ణ నేతృత్వంలో విశాఖ బీచ్ లో వినూత్న నిరసనకు దిగారు. పీకల్లోతు ఇసుకలో నిలిచి నిరసన తెలిపారు. నంద్యాలలో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, ఆమె సోదరుడు జగత్ విఖ్యాత్ రెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలోని ఎల్లమ్మ అమ్మవారి సమక్షంలో గ్రామస్తులతో కలసి రాజమండ్రి సబ్ జైలుకు మాజీ మంత్రి పరిటాల సునీత ఉత్తరాలు రాసి పంపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా తూర్పుగోదావరి జిల్లా రావులపాలెంలో బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో గీత కార్మికులు తమ బల్లకట్టులతో చంద్రబాబుకు మద్దతు తెలిపారు. అలాగే చేతివృత్తుల వారు తట్టలు, చేటలు, బుట్టలతో, మత్స్యకారులు వేటాడే వలలతో, గంగిరెద్దుల వాళ్లు తీసుకువచ్చిన బసవన్నతో నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ఆకాంక్షించారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలంటూ నెల్లూరు నగరంలోని బట్వాడిపాలెం చర్చిలో మాజీ మంత్రులు నారాయణ, సోమిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎలమంచిలి నియోజకవర్గంలో కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ నిరసన దీక్షలలో చింతకాయల అయ్యన్న పాత్రుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలవ శ్రీనివాసులు, నక్కా ఆనంద్ బాబు, ఎండీ షరీఫ్, బోండా ఉమామహేశ్వరరావు, ఎన్.ఎండీ ఫరూక్, కొల్లు రవీంద్ర, గుమ్మిడి సంధ్యా రాణి, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, బుద్దా నాగజగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, కె.ఎస్ జవహార్, గన్నీ వీరాంజనేయులు, నెట్టెం రఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జీవీ ఆంజనేయులు, నూకసాని బాలాజీ, మల్లెల రాజశేఖర్ గౌడ్, బి.కె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహాయాదవ్, పులివర్తి నాని, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా గరుడసేవ

## - భక్తులకు దేవదేవుడి సాక్షాత్కారం



**తిరుమల (ప్రశ్న న్యూస్)** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీ మలయప్పస్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటలకు గరుడసేవ ప్రారంభమైంది. అర్ధరాత్రి వరకు సాగింది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

### భారీగా భక్తులు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడ వాహన సేవను దర్శించేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు గ్యాలరీల్లో వేచి ఉన్నారు. ఉదయానికల్లా గ్యాలరీలు భక్తులతో నిండాయి. ఉదయం 5 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభమైంది. తూర్పు-పశ్చిమ-ఉత్తరం-దక్షిణ మాడవీధుల్లో గల 200కు పైగా గ్యాలరీల్లో దాదాపు 2 లక్షల మంది భక్తులు కూర్చునే అవకాశముంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. భారీగా తరలి వచ్చిన భక్త జనంతో తిరుమల గిరులు గోవింద నామంతో మార్మోగాయి.

### భక్తులకు సాక్షాత్కారం

విశిష్టమైన గరుడ వాహన సేవలో గర్భాలయ మూలమూర్తికి వాడుతున్న మకర కంఠి, లక్ష్మీహారం, సహస్రనాయ కాసుల మాల, సుదర్శన చక్రమాల, మూల విరాట్ కు అలంకరించే పురాతనమైన విశేష ఆభరణాలు, శ్రీవిల్లి పుత్తూరు ఆండాళ్ తులసి, పుష్పమాల, చెన్నై నూతన ఛత్రాలను అలంకరించారు. తన నిత్య సేవకున్నగరుత్మంతుడిపై దేవదేవుడి వైభవంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమించారు. ఉదయం స్వామి వారు మోహిని అవతారంలో భక్తులను సాక్షాత్కరించారు. శ్రీవారు మోహినీ రూపంలో దంత పల్లికపై, పక్కనే వెన్న ముద్ద చేతబట్టిన చిన్నిక్రిష్ణుడితో కలిసి భక్తి కోటిని అనుగ్రహించారు. కాగా, తిరుమలలో నేడు శ్రీవారు స్వర్ణరథం పై సాయంత్రం 4 గంటల నుంచి ఆలయ పుర వీధుల్లో ఊరేగనున్నారు.

### పులకరించిన భక్తజనం

గరుడ సేవ దర్శనం కోసం ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లలో వేచి ఉండే భక్తులను సుపథం, సౌత్ వెస్ట్ కార్నర్ గోవింద నిలయం వార్త్ వెస్ట్ గేట్, నార్త్ ఈస్ట్ గేట్ల ద్వారా గ్యాలరీల్లోకి టీటీడీ సిబ్బంది అనుమతించారు.

ఇలా రెండో సారి రీఫిల్లింగం చేసి భక్తులకు దర్శనం అవకాశం కల్పించారు. ఉదయం నుంచి బాలాజీ బస్టాండ్, లేపాక్షి సర్కిల్,రాం భగీచా, నందకం గెస్ట్ హౌస్, వెంగమాంబ అన్నదాన సత్రం వరకు వాహనాల అనుమతిని నిషేధించారు. దీంతో, భక్తులు ఎవరూ ఇబ్బందులు లేకుండా కొండ మీదకు చేరుకొని గరుడ వాహన సేవను వీక్షించారు. టీటీడీ ఛైర్మన్ కరుణాకర రెడ్డి గ్యాలరీల్లో భక్తులతో మమేకం అయి టీటీడీ ఏర్పాట్ల పైన వాకబు చేసారు. బ్రహ్మోత్సవాల్లో కీలకఘట్టం అయిన గరుడసేవ భక్తులకు అరుదైన అనుభూతిని పంచింది.

# చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించిన తెలంగాణ స్పీకర్

- రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ జరిగిందని వ్యాఖ్య
- రాజకీయాల్లో ఇలాంటి తీరు సరికాదన్న తెలంగాణ శాసన సభ స్పీకర్
- ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయం చేయవద్దని హితవు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. చంద్రబాబు అరెస్ట్‌ను ఆయన ఖండించారు. ఈ అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే అరెస్ట్ జరిగిందని, రాజకీయాల్లో ఇలాంటి తీరు సరికాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయం చేయకూడదని సూచించారు. రాజకీయం అంటే కక్షలు, కుట్రలు కాదని గుర్తించాలన్నారు. కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టై, రాజమండ్రి కేంద్రకారాగారంలో ఉన్న విషయం తెలిసిందే. ఆయన క్వాష్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. మరోవైపు సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం రెండు రోజుల సీఐడీ కస్టడీకి అప్పగించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588